


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్ :ఎం.మహేష్ బాబు సంపుటి -12 సంచిక -47 పేజీలు - 12 వెల - 03/-

ఆదివారం 15/02/2026

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram,


అమెరికాలో ఆచూకీ లేకుండా పోయిన భారతీయ విద్యార్థి



2


# శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము

మహానంది నంద్యాల జిల్లా 2026 మహా శివరాత్రి బ్ర హ్మోత్సవముల ఆహ్వానము

కార్యక్రమము వివరములు

| తేది & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 13-02-2026 శుక్ర వారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 14-02-2026 శని వారము | సూర్యప్రభ వాహన సేవ | | సింహ వాహన సేవ |
| 15-02-2026 ఆది వారము | రావణ వాహన సేవ | | నంది వాహన సేవ |
| మహాశివరాత్రి : రాత్రి గం. 10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము తెల్లవారుఝాము గం.4:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | | |
| 16-02-2026 సోమ వారం | శేష వాహన సేవ | | పుష్ప పల్లకి సేవ |
| 17-02-2026 మంగళ వారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 18-02-2026 బుధ వారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |





2026-మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవములు తేది: 13.02.2026 నుండి 18.02.2026 వరకు అత్యంత వైభవముగా జరుగును.

ఎన్. శ్రీనివాస రెడ్డి

కార్యనిర్వహణాధికారి



కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/- మహారాజ పోషకులు రూ.51,116/-. రాజ పోషకులు రూ.25,116/-. పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.


# ఇక ఆధార్ కార్డుకు కొత్త రూపు!



- ఆధార్ కార్డుల రూపురేఖలు మార్చేందుకు యూఐడీఏఐ సన్నాహాలు
- దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా కొత్త డిజైన్ ప్రతిపాదన
- కార్డుపై కేవలం ఫోటో, క్యూఆర్ కోడ్ మాత్రమే ముద్రణ
- ఆధార్ నంబర్, పేరు, చిరునామా వంటి వివరాలు తొలగింపు
- ధృవీకరణ ప్రక్రియ ఇకపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారానే

మిగతాది 2లో

# మేము అనుకున్నన్ని రాలేదు...

## కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే



2

**మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**30కి పైగా మున్సిపాలిటీలు వస్తాయని అనుకున్నామన్న కేటీఆర్**

హంగ్ వచ్చిన ప్రాంతాల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్య

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30కి పైగా మున్సిపాలిటీలను కైవసం

మిగతాది 2లో

# 360 డిగ్రీస్ గ్రోత్ మోడల్...

## బడ్జెట్ 2026-27పై పవన్ కల్యాణ్

- ఏపీ బడ్జెట్‌ను 360ళీ సమతుల్య గ్రోత్ మోడల్‌గా అభివర్ణించిన పవన్
- రూ.3.32 లక్షల కోట్లతో స్వర్ణాంధ్ర 2047కు పునాది వేస్తుందన్న డిప్యూటీ సీఎం
- పంచాయతీరాజ్‌కు రూ.22,942 కోట్లు కేటాయించడాన్ని ప్రశంసించిన పవన్
- హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో అటవీ శాఖకు రూ.714 కోట్లు కేటాయింపు



*ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. రూ.3,32,205 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ బడ్జెట్, రాష్ట్రాన్ని 360 డిగ్రీల కోణంలో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు బలమైన పునాది వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న 'వికసిత్ భారత్ 2047'లో ఏపీని కీలక భాగస్వామిని చేస్తుందని, 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని చేరుకునేలా నడిపిస్తుందని పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్ ఒక సమతుల్య గ్రోత్ మోడల్‌గా రూపుదిద్దుకుందని పవన్ కల్యాణ్ కొనియాడారు.* గ్రామం నుంచి గ్లోబల్ స్థాయి వరకు విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, యువత, మహిళా సాధికారత, సాంకేతికత వంటి అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ఫలాలను సమాజంలోని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతతో అందించాలనే లక్ష్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.

మిగతాది 2లో

# శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు...




# శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు-2026

ప్రకటన

ముఖ్య కార్యక్రమాలు

| | | |
|---|---|---|
| 15.02.2026 మహాశివరాత్రి | సాయంత్రం : 5.30 గం.లకు | ప్రభోత్సవం |
| | రాత్రి : 7.00 గం.లకు | నందివాహన సేవ |
| | రాత్రి : 10.00 గం.ల నుండి | శ్రీ స్వామి వారికి లింగోద్భవకాలం మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పాగాలంకరణ |
| | రాత్రి : 12.00 గం.లకు | శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం |
| 16.02.2026 | సాయంకాలం: 5.00 గం.లకు | రథోత్సవం |
| | రాత్రి : 8.00 గం.లకు | తెప్పోత్సవం |
| 17.02.2026 | ఉదయం : గం.9.45 లకు | పూర్ణాహుతి, కలశోద్వాసన, అవభృథం, వసంతోత్సవం, త్రిశూలస్నానం. |
| | సాయంత్రం : గం.6.00 గం.లకు | సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ |
| | రాత్రి : గం.7.30 లకు | ధ్వజావరోహణ |
| 18.02.2026 | రాత్రి : గం.7.30 లకు | అశ్వవాహన సేవ |
| | రాత్రి : గం. 8.30 లకు | పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ |

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో...

పోతుగుంట రమేష్ నాయుడు
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

యం. శ్రీనివాసరావు, యం.ఎ.,యం.ఇడి.,
స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ మరియు
కార్యనిర్వహణాధికారి


# బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

2



# అప్పు ఎంత ఉందో చెప్పలేదు

- బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారన్న బుగ్గన
- గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టు ఉందని వ్యాఖ్య
- వైసీపీ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని వెల్లడి



ఏపీ శాసనసభలో ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై వైసీపీ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారని విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు. ఈ బడ్జెట్ లో కొత్తదనం

మిగతాది 2లో

# 360 డిగ్రీస్ గ్రోత్ మోడల్... బడ్జెట్ 2026-27పై పవన్ కల్యాణ్

ఈ బడ్జెట్ ఒక సమతుల్య గ్రోత్ మోడల్‌గా రూపుదిద్దుకుందని పవన్ కల్యాణ్ కొనియాడారు. గ్రామం నుంచి గ్లోబల్ స్థాయి వరకు విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, యువత, మహిళా సాధికారత, సాంకేతికత వంటి అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్లేలా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ఫలాలను సమాజంలోని అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతతో అందించాలనే లక్ష్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఏకంగా రూ. 22,942 కోట్లు కేటాయించడం శుభపరిణామమని పవన్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే కీలకమనే విషయాన్ని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి చాటిచెప్పిందని తెలిపారు. ఈ కేటాయింపులతో గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారుల నిర్మాణం, ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరా, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు స్థానిక పాలనను బలోపేతం చేసి గ్రామాల ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయని వివరించారు. అదేవిధంగా పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖకు రూ. 714 కోట్లు కేటాయించడం ద్వారా 'హరిత ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధన పట్ల ప్రభుత్వ నిబద్ధత స్పష్టమవుతోందని పవన్ కల్యాణ్ తెలిపారు. 2030 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతం గ్రీన్ కవర్ సాధించే దిశగా ఈ నిధులు ఉపయోగపడతాయని, అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు మరింత చేయూత లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమగ్ర బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇక ఆధార్ కార్డుకు కొత్త రూపు!




దేశవ్యాప్తంగా కోట్లాది మంది గుర్తింపు కార్డుగా మారిన ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు రాబోతున్నాయి. ఆధార్ కార్డు ఫోటోకాపీల ద్వారా జరుగుతున్న మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, భౌతిక ఆధార్ కార్డుపై ఇకపై వ్యక్తిగత వివరాలు కనిపించవు.

ప్రస్తుతం మనం బ్యాంకు ఖాతా తెరిచేందుకు, సిమ్ కార్డు కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు ఫోటోకాపీలను ఇస్తున్నాం. ఈ కార్డులపై 12 అంకెల ఆధార్ నంబర్‌తో పాటు పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి అత్యంత సున్నితమైన సమాచారం ముద్రించి ఉంటోంది. ఈ ఫోటోకాపీలు నేరగాళ్ల చేతికి చిక్కితే గుర్తింపు చోరీ (ఐడెంటిటీ థెఫ్ట్), ఆర్థిక మోసాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని యూఐడీఏఐ గుర్తించింది.

ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా జారీ చేయబోయే ఆధార్ కార్డులపై కేవలం కార్డుదారుడి ఫోటో, ఒక ప్రత్యేకమైన ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ మాత్రమే ప్రదర్శించాలని యూఐడీఏఐ యోచిస్తోంది. ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలన్నీ ఈ క్యూఆర్ కోడ్‌లో భద్రంగా నిక్షిప్తమై ఉంటాయి. గుర్తింపు ధృవీకరణ అవసరమైనప్పుడు, సంబంధిత సంస్థలు తమ వద్ద ఉన్న అధీకృత యాప్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలను సరిచూసుకుంటాయి. దీనివల్ల కేవైసీ ప్రక్రియ వేగవంతం అవ్వడమే కాకుండా, వ్యక్తిగత సమాచారానికి పూర్తి భద్రత లభిస్తుంది.

గత ఏడాది నుంచే ఈ మార్పులపై కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది. ఆధార్ ఫోటోకాపీల ద్వారా జరిగే దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్త నిబంధనలు తీసుకొస్తున్నామని యూఐడీఏఐ సీఈవో భువనేశ్ కుమార్ ఇటీవలే ఒక సమావేశంలో స్పష్టం చేశారు. ఇటీవల విడుదల చేసిన కొత్త ఆధార్ మొబైల్ యాప్‌లో కూడా లాగిన్ అయిన తర్వాత కేవలం ఫోటో, క్యూఆర్ కోడ్ మాత్రమే కనిపించేలా మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రతిపాదన అమలైతే ఆధార్ గోప్యత మరింత పటిష్ఠం అవుతుందని, మోసాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా ఎస్టీ విద్యార్థులకు శిక్షణ

- ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.9 వేలకోట్లు కేటాయింపు
- సేవాలాల్ స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధి
- సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి 14 : నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా గురుకులాల్లో ఎస్టీ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుల్లో ముందుంటున్నారని, ఉన్నత కొలువులు సాధించాలనే పట్టుదల వారిలో పెరిగిందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. రూ. 50 లక్షలు కేటాయించి సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు.

### సేవాలాల్ సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శమేలి

'ఉమ్మడి అనంతపురం జిల్లా, గుత్తి మండలం, రామ్‌జీ నాయక్ తండాలో భీమా నాయక్, ధర్మణి మాత దంపతులకు సంత్ శ్రీ సేవాలాల్ జన్మించారు. సేవాలాల్ దూరమై శతాబ్దాలు గడుస్తున్నా బంజారాల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచారు. బంజారాలలో సేవాలాల్ చైతన్యాన్ని తీసుకొచ్చారు. ఆయన సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శంగా ఉంటాయి. దేశమంతా తిరిగి బంజారాలాను ఒకతాటిపైకి తీసుకొచ్చారు. సేవాలాల్ సేవలను నెమరువేసుకునే బాధ్యత మనందరిపై ఉంది. ఆయన మన రాష్ట్రంలో జన్మించడం మన అదృష్టం. చిన్నతనం నుంచే సేవాలాల్ సామాజిక సేవతో మెలిగారు. ఎవరైనా ఆకలితో ఉంటే ఆయన వద్దనున్న ఆహారాన్ని పక్కవారికి ఇచ్చి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి. జంతుబలిని వ్యతిరేకించారు. జంతువులను బలివ్వాలనుంటే ముందు నన్ను బలి ఇవ్వండని చెప్పారు. కానీ ఈ రోజుల్లో ఫోటోలకు జంతువులను బలిఇచ్చి హింసను సమర్థించుకునంటున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గిరిజన బిడ్డల్లో పట్టుదల పెరిగిందిలి

'మహిళా సమానత్వం గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటన్నాం. ఆనాడే స్త్రీ సమానత్వ ఆవశ్యకతను సేవాలాల్ చెప్పారు. తన జీవితాన్ని అరణ్యవాసులు, సంచార జాతులకోసం కేటయించారు. సంచార జీవనం కాకుండా తండాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించారు. సాయం చేయడం, ప్రకృతిని ప్రేమించడంతో పాటు ధర్మాన్ని పాటించాలని హిత బోధ చేశారు. ఆయన అందరికీ ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తారు. అదే విధంగా పేదల కోసం పని చేసిన వ్యక్తి ఎన్టీఆర్. గిరిజన పిల్లలు ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి ఉన్నత విద్యను అందించాలని గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేశారు. ఆ తర్వాత తండాలను అభివృద్ధి చేయాలని ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాం. గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చేసేందుకు వారి ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నాం. అరకు కాఫీ ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గిరిజన ప్రాంతాల్లో వనరులకు కొదవలేదు..వాటిని సద్వినియోగం చేసుకోవాలి. ఆదివాసీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసుతలు కల్పిస్తున్నాం. ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ. 9,190 కోట్లు ఎస్టీల కోసం కేటాయించాం. సంత్ శ్రీ సేవాలాల్ లాంటి మహనీయుణ్ని నిత్యం తలచుకుని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరం పని చేయాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు మిరియాల శిరీషా దేవి, తోయక జగదీశ్వరి, చిర్రి బాలరాజు, గిరిజన నేతలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీసీలకే సింహభాగం

- బడ్జెట్ కేటాయింపులపై మంత్రి సవిత
- సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు




అమరావతిలి : బీసీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి చరిత్రలో కనీవినీ ఎరుగని కేటాయింపులు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తంచేశారు. మూడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులు పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. నూతన బడ్జెట్ లో ఆదరణ 3.0 పథకానికి మరో రూ. 1000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తంచేశారు. 2026-27 బడ్జెట్ లో రూ. 51,021 లక్షల కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల వారికి అనుకూలమైనదన్నారు. ముఖ్యంగా బీసీల ఉన్నతికి బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2024-25 బడ్జెట్ లో రూ. 39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ 47,456 కోట్లు, 2026-27 బడ్జెట్లో 51,021 కోట్లు కేటాయించారన్నారు. అందులో ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ. 10,669 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. 2025-26లో రూ. 10,614 కోట్లు, 2024-25లో రూ. 10,273.80 కోట్లు కేటాయించామన్నారు. నూతన బడ్జెట్‌లోనూ ఆదరణ 3.0 పథకానికి మరో రూ. 1000 కోట్లు, చేనేతలకు, సెల్యూన్లకు ఉచిత విద్యుత్ కోసం రూ. 150 కోట్లు, రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఇలా ఏటా బీసీ సంక్షేమానికి నిధులు కూటమి ప్రభుత్వం కేటాయింపులు పెంచుతూ వస్తోందన్నారు. చరిత్రలో ఎరుగని విధంగా, సింహభాగం నిధులు బీసీల సంక్షేమానికి కేటాయించామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. రాయలసీమ ను గ్లోబల్ హార్టీ కల్చర్ గా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ. 30 వేల కోట్లు కేటాయిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్ ను రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి కూడా ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ లో నిధులు కేటాయించామన్నారు, బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావులకు మంత్రి సవితకు ఆ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు

## శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు.

### అసెంబ్లీలో ఆధ్యాత్మిక శోభ
### ఒకే రకమైన చీరల్లో కూటమి మహిళా ప్రజాప్రతినిధులు
### స్పీకర్ అయ్యన్న, మంత్రి పయ్యావుల, బాలకృష్ణలతోనూ భేటీ

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రేపటి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది.

## అప్పు ఎంత ఉందో చెప్పలేదు




ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారని విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు. ఈ బడ్జెట్ లో కొత్తదనం ఏమీ లేదని... గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టే ఉందని చెప్పారు. రాష్ట్ర అప్పు ఎంత ఉందో చెప్పలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని బుగ్గన చెప్పారు. లక్ష 35 వేల మంది యువతకు ఉపాధి కల్పించామని తెలిపారు. మొత్తం 10,032 విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 3,700 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. 10,775 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

## మేము అనుకున్నన్ని రాలేదు...
## కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే

మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని తాము అంచనా వేశామని... కానీ తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అన్నారు. హంగ్ ఫలితాలు వచ్చిన మున్సిపాలిటీల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని కేటీఆర్ చెప్పారు. చైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన ఎక్స్ అఫీషియో ఓట్ల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో చర్చించామని తెలిపారు. తమ పార్టీకి ప్రజాప్రతినిధులు ఉన్న ప్రతి చోటా కచ్చితంగా పట్టు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టిందని, కానీ క్షేత్ర స్థాయిలో ప్రజలు వారికి ఆశించినన్ని మున్సిపాలిటీలను ఇవ్వలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఆయన బీజేపీపై సెటైర్లు వేశారు. నిజామాబాద్, కరీంనగర్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా ఆ పార్టీ ప్రభావం ఎక్కడా కనిపించలేదని అన్నారు.

## బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

**విజయం అనంతరం తొలి ప్రసంగం చేసిన తారిఖ్ రెహ్మాన్**
**బంగ్లాదేశ్ ప్రజలకే ఈ విజయం చెందుతుందన్న బీఎన్‌పీ అధినేత**
**హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకుందామన్న తారిఖ్ రెహ్మాన్**

బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తామని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిఖ్ రెహ్మాన్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఆయన తొలి ప్రసంగం చేశారు. తమ విజయం బంగ్లాదేశ్ ప్రజలకే చెందుతుందని అన్నారు. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందామని, హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నామని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరికీ ఈ విజయన్ని అంకితమిస్తున్నామని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని అన్నారు. కాగా, భారత్, చైనా వంటి దేశాలతో సంబంధాలలో సమతుల్యత పాటిస్తామని తారిఖ్ రెహ్మాన్ గతంలో అన్నారు. రెండు దేశాల నిర్ణయాలు, ప్రయోజనాలపై ఆధారపడి భారత్‌తో తమ సంబంధాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## అమెరికాలో ఆచూకీ లేకుండా పోయిన భారతీయ విద్యార్థి

**అమెరికాలో ఉన్నత చదువులకు వెళ్లిన భారత విద్యార్థి అదృశ్యం**
**కాలిఫోర్నియా బర్కిలీ యూనివర్సిటీ విద్యార్థి సాకేత్ మిస్సింగ్**
**ఐదు రోజులుగా కొనసాగుతున్న గాలింపు చర్యలు.. లభించని ఆచూకీ**
**రంగంలోకి దిగిన భారత కాన్సులేట్.. అధికారులతో సంప్రదింపులు**

అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన భారతీయ విద్యార్థి అదృశ్యమవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కర్ణాటకకు చెందిన 22 ఏళ్ల సాకేత్ శ్రీనివాసయ్య గత ఐదు రోజులుగా కనిపించకుండా పోయాడు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీ (ఖజ దీవతీఎవశ్రీవఎ)లో చదువుతున్న అతను ఫిబ్రవరి 9న అదృశ్యమవ్వగా, అతని కోసం ఐదు రోజులుగా గాలిస్తున్నారు. అయినప్పటికీ అతని ఆచూకీ ఇప్పటివరకు లభించకపోవడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే, సాకేత్ శ్రీనివాసయ్య చివరిసారిగా యూనివర్సిటీ క్యాంపస్‌కు సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న టిల్డెన్ రీజినల్ పార్క్ సమీపంలో కనిపించినట్లు అధికారులు గుర్తించారు. అతని పాస్‌పోర్ట్, ల్యాప్‌టాప్‌తో కూడిన బ్యాక్‌ప్యాక్‌ను అతని నివాసం దగ్గర కనుగొన్నారు. బర్కిలీ నగర పోలీసులు, ఇతర అధికార యంత్రాంగం లేక్ అంజా, బర్కిలీ హిల్స్ పరిసర ప్రాంతాలతో పాటు నగరంలోనూ ముమ్మరంగా గాలిస్తున్నారు. హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. సాకేత్ విద్యాపరంగా ఎంతో ప్రతిభావంతుడు. 2025లో ప్రతిష్ఠాత్మక ఐఐటీ మద్రాస్‌లో బీటెక్ పూర్తి చేశాడు. ప్రస్తుతం యూసీ బర్కిలీలో కెమికల్ అండ్ బయో మాలిక్యులర్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్నాడు. సాకేత్ 2025లో ఐఐటీ మద్రాస్‌లో బీటెక్ పూర్తి చేశాడు. హైపర్‌లూప్ టెక్నాలజీకి సంబంధించిన ఓ కూలింగ్ సిస్టమ్‌పై ఐదుగురితో కలిసి పేటెంట్ కూడా పొందడం అతని ప్రతిభకు నిదర్శనం. ఈ ఘటనపై శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తాము సాకేత్ కుటుంబ సభ్యులతో నిరంతరం టచ్‌లో ఉన్నామని, స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతూ గాలింపు చర్యలను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల కాలంలో అమెరికాలో భారత విద్యార్థులపై దాడులు, అనుమానాస్పద మరణాలు, అదృశ్యం ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో తాజా సంఘటన మరోసారి తల్లిదండ్రుల్లో ఆందోళనను రేకెత్తిస్తోంది.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# వైద్యం వ్యాపారం -పేదల ప్రాణం బలి

**మెడికల్, ఫార్మా మాఫియాపై 'సీపీఐ' యుద్ధం.**
**నంద్యాల డీఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడి.**
**కూటమి సర్కార్‌పై సీపీఐ ధ్వజం.**






పల్లె వెలుగు నంద్యాల రూరల్.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్, ఫార్మా మాఫియాను పెంచి పోషిస్తోందని, కార్పొరేట్ ఆసుపత్రుల నిరంతర దోపిడీతో పేదల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నిప్పులు చెరిగారు. ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యత - రాజ్యాంగ హక్కు అని, వైద్యం వ్యాపార వస్తువుగా మారడాన్ని సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అధ్యక్షతన భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ వైద్య రంగంలో వ్యవస్థీకృత దోపిడీ సాగుతోందని, గల్లీలోని మందుల షాపుల నుండి కార్పొరేట్ ఆసుపత్రుల వరకు కమీషన్ల దందా రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. నాసిరకం, బోగస్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లోకి ప్రవేశించి వేలాది మంది ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని, ఇది కేవలం వైద్య రంగ సమస్య మాత్రమే కాదు, ప్రజల ప్రాణాలపై జరుగుతున్న దాడి అని వారు మండిపడ్డారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన జీవించే హక్కును ఈ మాఫియా కాలరాస్తోందని, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940 వంటి చట్టాలు ఉన్నా డ్రగ్ కంట్రోల్ యంత్రాంగం నిష్క్రియగా ఉండటం వల్లే బోగస్ మందుల దందా విస్తరిస్తోందని దుయ్యబట్టారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010 ప్రకారం ఆసుపత్రులు పారదర్శకత పాటించాల్సి ఉన్నా, గోప్య బిల్లింగ్ దందాతో పేదలను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతోందని, కాలేజీల్లో ఏటా రూ. 300 నుండి 500 కోట్ల మేర స్టయిఫండ్ అక్రమాలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాలో ఫార్మాసిస్టులు లేకుండానే అద్దె సర్టిఫికెట్లతో మందుల దుకాణాలు నడుస్తున్నాయని, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రులు, ల్యాబ్ సెంటర్లు కమీషన్ల కోసం అనవసర పరీక్షలు, అనవసర శస్త్రచికిత్సలు చేస్తూ పేదల రక్తాన్ని జుర్రుకుంటున్నారని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా బోగస్ మందులపై ప్రత్యేక దళాలతో దాడులు నిర్వహించి బాధ్యులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, కార్పొరేట్ ఆసుపత్రుల బిల్లింగ్ వ్యవస్థపై రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో స్వతంత్ర విచారణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ల్యాబ్ టెస్టుల ధరలను నియంత్రించడానికి ప్రభుత్వ రేట్లు నిర్దేశించాలని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేసి పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని కోరారు. ప్రజాలకు అవసరమైన జీవన రక్షక మందులను ప్రభుత్వమే జనరిక్ స్టోర్ల ద్వారా సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించని యెడల ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై. భార్గవ్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి జి. లక్ష్మీదేవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, ఉదయ్, ఏఐవైఎఫ్ నాయకులు ధనుంజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, గోస్పాడు మండల సహాయ కార్యదర్శి నక్క నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, సీపీఐ నాయకులు తుపాకుల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, మద్దిలేటి, బెతంచెర్ల మండల నాయకులు మధు, ప్రదీప్, బాలు, రవి, దేవరాజు, పెంచలయ్య, మహిళా నాయకురాలు బీబీ, పద్మావతి, రామిజాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు

**రాష్ట్రస్థాయికి 24 మంది క్రీడాకారుల ఎంపిక**
**విజేతలకు ట్రోఫీల బహూకరణ**







నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 14 (పల్లె వెలుగు): నంద్యాల నగరంలోని నంది ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూల్ జిల్లాస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల ముగింపు, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు కే వంశీధర్ ముఖ్య అతిథిగా సిఐ వేణుగోపాల్ విచ్చేసి విజేతలకు బహుమతులు, ట్రోఫీలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు పెరిగేకొద్దీ ఆరోగ్యంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను ఎంపిక చేసుకుని ఆడాలని సూచించారు. జిల్లాలో ఎక్కువ మంది బ్యాడ్మింటన్ క్రీడ ఆడుతుండటం ఆహ్వానించదగ్గ విషయం. చాలా మంది క్రీడాకారులు యువ క్రీడాకారులకు దీటుగా చక్కటి ప్రదర్శనతో రాణించారన్నారు. అదే స్ఫూర్తిని రాష్ట్రస్థాయి పోటీల్లో కనబరచాలని సూచించారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 28న విజయనగరం లో నిర్వ హించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు శేషి రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు మరియు కోచ్ నాగార్జున పాల్గొన్నారు.

# కార్మిక ద్రోహ బడ్జెట్-బడ్జెట్లో -నిధులు నిల్

**అసంఘటిత రంగ కార్మికుల బోర్డుకు**
**కార్మికుల వేతనాలకు**
**వాగ్దానం ఇచ్చి మాట తప్పిన సీఎం.**
**పి. సుంకయ్య ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
రాష్ట్ర బడ్జెట్ పై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య విరుచుకుపడ్డారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు వేతన జీవులకు వేతనాల పెంపు పై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట ఇచ్చి మాట తప్పినారు, అని బడ్జెట్లో నిధులు నిల్ అని ఆగ్రహించారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్నటువంటి అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ బడ్జెట్లో నిధులు లేకుండా ఎలా సాధ్యం ఆటో సేవా పేరుతో 450 కోట్లు కేటాయింపు చేస్తూనే ఆటోల పర్మిట్ చేయాలన్న అంశాన్ని ప్రైవేటు ఏజెన్సీ సంస్థలకు అప్పజెప్పి ఆటో కార్మికులతో ముక్కుపిండి డబ్బులు వసూలు చేయడం ఏమనాలి కార్మిక ద్రోహం కాదా , హమాలి కార్మికులకు,స్ట్రీట్ వెండర్స్ కు గనుల్లో పనిచేసే కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ కు ఎక్కడ సంక్షేమ బడ్జెట్ గుండు సున్నా తప్ప ఏం లేదని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రభుత్వం సంక్షేమం పేరుతో వాడుకొని 50 వేల మంది భవనిర్మాణ కార్మికులు అప్లికేషన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల పాలన పూర్తి అయింది వారికి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదు కార్మిక ద్రోహం కాదా? స్కీం వర్కర్స్ అయినా ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం పథకం స్కూల్ స్వీపర్స్ ఆయాలు వారికి వేతనాలు పెంపు ఎక్కడ మహిళలకు ఉద్యోగ భద్రత ఎక్కడ కార్మిక ద్రోహం కాదా?మున్సిపల్ మెడికలు ఆర్టీసీ విద్యుత్ విద్య అనేక రంగాల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు బడ్జెట్లో ఎక్కడ కేటాయింపులున్నాయి కార్మిక ద్రోహం కాదా? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే వారికి సామాజిక భద్రత లేదు, సెక్యూరిటీ లేదు ఎలాంటి భరోసా ఇచ్చే బడ్జెట్లో ప్రస్తావనే లేదని అన్నారు . శ్రమించి పనిచేసే శ్రామికుల శ్రమ దోపిడీ చేసి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పచ్చి మోసపూరిత వాగ్దానాలతో నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల విధానాలపై బడ్జెట్లో కేటాయింపులు లేకుండా కార్మికులకు ద్రోహం చేసిన కేంద్ర రాష్ట్ర పాలకుల వైఖరికి నిరసనగా భవిష్యత్తులో తాడోపేడో తేల్చుకోవడానికి ఏ ఐ టి యు సి ఎర్రజెండా ఉద్యమ సమ రానికి సిద్ధం అవుతుందని సందర్భంగా హెచ్చరించారు.

# బండి ఆత్మకూరులో ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 14:
బండి ఆత్మకూరులో ఉత్సవమూర్తుల గ్రామోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఓంకార పుణ్యక్షేత్రానికి ఉత్సవ విగ్రహాలు చేరేముందు ముందుగా గ్రామంలో ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకించి నందికోలా అనేది శివాలయాల్లో నందీశ్వరుని సేవకు ప్రత్యేకించిన పూజా విధానం. శివపార్వతుల విగ్రహాలను గ్రామంలో ఊరేగించే ముందు ముందుగా నందికోలను ప్రదర్శించారు. నంది ధ్వజానికి మొదటి పూజ చేయడం వల్ల అడ్డంకులు తొలగి ఉత్సవాలు సమృద్ధిగా జరుగుతాయని ప్రజలలో విశ్వాసం ఉంది. ఇది ఒక రకంగా శివతాండవానికి సంబంధించినటువంటి ప్రత్యేక నృత్యం. మొదట నందికోలకు నారికేళం సమర్పించిన తర్వాతనే శివయ్యను వేడుకుంటారు కాబట్టి అదియును గాక శివయ్యకు నంది ద్వారపాలకుడు కూడా లాంటిది కాబట్టి ఆయన అంగీకారం తీసుకొని మొక్కు బడులు ఏవైనా ఉంటే చెబుతారు ఆ విధంగా శివయ్య అనుగ్రహానికి తొందరగా పాత్రులు కావడానికి ఈ నందికోలా ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తుల కోరికలు తొందరగా తీరడానికి పాపాలు తొలగించడానికి ఉపయోగపడుతుందని భక్తుల యొక్క విశ్వాసం. హిందూ మతాలకు విశ్వాసంగా నందికోలకు కాషాయం జెండాను కడతారు. ఈ జెండా దుష్టశక్తుల నుండి రక్షణ ఇస్తుందని, గ్రామోత్సవం నిర్వహించే సమయంలో దుష్ట శక్తులు గ్రామ ప్రవేశం చేయకుండా ఉంటాయని,భక్తి గుర్తింపును పెంచుతుందని నమ్మకం. శివుని వాహనం ధర్మం ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన నందికోల ఉత్సవాన్ని గ్రామంలో మేళ తాళాల మధ్య ఘనంగా నిర్వహించారు.గ్రామపెద్దలు,భక్తులు ఈ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామోత్సవం అనంతరం ఉత్సవ విగ్రహాలు బండి ఆత్మకూరు నుండి సింగవరం సోమయాజపల్లి గ్రామాల మీదుగా ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకున్నాయి.

# శ్రీశైలం మల్లన్న ఆశీస్సుల కోసమే పాదయాత్ర




నంద్యాల ఎంపీ శబరి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, నా నంద్యాల జిల్లా ప్రజలపై శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దీవెనలు ఆశీస్సులు కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు శబరి పేర్కొన్నారు. నల్లమల లో దట్టమైన పులులకు ఆవాసమైన అభయారణ్యంలో కాలినడకన 42 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం వెళు న్నట్టుగా ప్రకటించారు. శనివారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ మల్లేశ్వర స్వామికి పూజలు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నల్లమల అరణ్యం ప్రాంతం గుండా కాలినడకను ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమల అడవిలోని ఓ సాయి కట్ట వద్ద శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజల చేసిన అనంతరం ఎంపీ శబరి మాట్లాడుతూ తాను ప్రతి ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్లమల్ల అభయారణ్యంలో కాలినడకన ద్వారా శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శనం చేసుకుంటానని ఈ ఏడాది కూడా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కాలినడక మొదలు పెట్టడం జరిగింది అన్నారు శ్రీశైలంలో మొదటి రోజు శివదీక్ష స్వాములపై పోలీసుల లాఠీచార్జి పై కొందరు విలేకరులు ఎంపీ బైరెడ్డి శబరిని ప్రశ్నించడం మేరకు, స్వాముల పై లాటరీ చార్జీ అనవద్దని మొదటి రోజు అంచనాకు మించి భక్తులు శ్రీశైలం రావడం వల్ల కొంత ఇబ్బంది జరిగింది వాస్తవమని భక్తులను నియంత్రణ చేయడం జరిగిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీశైలంలో సాఫీగా స్వామి అమ్మవాళ్ళ దర్శనం కల్పిస్తున్నారని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను, ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాటు చేసిందని ఎంపీ శబరి వివరించారు. వెంకటాపురం నుంచి నల్లమల అరణ్యంలో లక్షలాదిమంది శివ భక్తులు శ్రీశైలం కు కాలినడకన వెళ్తున్నారని ఈ ఏడాది నల్లమలలో అభయారణ్యం లో పులుల లెక్కింపు జరుగుతున్న భక్తులకు అటవీశాఖ ఇలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసిందని ప్రభుత్వ శాఖలు దాతలు కూడా అన్నదానం ఉచిత వైద్యం తాగునీటి వసతి నల్లమల్ల ప్రాంతంలో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.

# శివరాత్రికి ముస్తాబైన సిద్దేశ్వర స్వామి ఆలయం



దొర్నిపాడు ఫిబ్రవరి 14 పల్లె వెలుగు న్యూస్
మహాశివరాత్రి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఉన్న సిద్దేశ్వర స్వామి ఆలయం విద్యుత్ కాంతులతో పండుగ వేడుకలకు ముస్తాబు చేశారు, ఆదివారం ఉదయం సిద్దేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు లక్ష్మీ నరసింహ శర్మ ఆధ్వర్యంలో శివాభిషేకాలతో పాటు పానకం వడపప్పు తో నైవేద్యాన్ని సమర్పించి పండుగ వేడుకలను కళ్యాణ వేడుకలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి లింగోద్భవ కాలంలో శివపార్వతులకు కళ్యాణం వేడుకలను నిర్వహిస్తామనిఅన్నారు, భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం తో పాటు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశామని ఆయనతెలిపారు.

## అంగన్వాడీల సెంటర్లు తాలాలు వేసిన దృశ్యం

**ప్యాపిలిలో అంగన్‌వాడీలకు 'రెండో శనివారం' సెలువు!**
**తాళాలు పడిన కేంద్రాలు.. పర్యవేక్షణ కరువు**
**పోషకాహారం అందక చిన్నారులు, గర్భిణీలకు ఇబ్బందులు**






**పల్లె వెలుగు- ప్యాపిలి**
స్థానిక పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలకు రెండో శనివారం అధికారిక సెలవు లేకపోయినప్పటికీ, పట్టణంలోని పలు కేంద్రాలకు శనివారం ఉదయమే తాళాలు దర్శనమిచ్చాయి. విద్యాశాఖ నిబంధనలను తమకు ఆపాదించుకుంటూ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై స్థానికులు మండిపడుతున్నారు. నిలిచిన సేవలు.. ఆందోళనలో తల్లిదండ్రులు: అంగన్‌వాడీలు మూతపడటంతో చిన్నారులకు అందాల్సిన ప్రీ-స్కూల్ విద్యతో పాటు, కీలకమైన పోషకాహార పంపిణీ నిలిచిపోయింది. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉందని అంగన్‌వాడీలను మూసివేయడం ఎంతవరకు సమంజసం?" అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పర్యవేక్షణ లోపమే కారణమా? క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే సిబ్బంది ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌వైజర్లు రెగ్యులర్‌గా తనిఖీలు చేపట్టకపోవడం, నివేదికలు సరిగా లేకపోవడంతోనే కొంతమంది సిబ్బంది తమ ఇష్టానుసారంగా కేంద్రాలకు సెలవులు ప్రకటిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించాలి: చిన్నారుల ఆరోగ్యం మరియు ప్రాథమిక విద్యతో ముడిపడి ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఐసిడిఎస్ అధికారులు స్పందించి, ప్యాపిలి పట్టణంలోని అంగన్‌వాడీలు నిర్ణీత సమయాల్లో తెరిచేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## గుండాల శివరాత్రి బ్రహ్మోత్సవాల భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలి

**-బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు**



**వెల్దండ ఫిబ్రవరి 14 పల్లె వెలుగు**
దక్షిణ కాశీగా పిలువబడుతున్న వెల్దండ గుండాల గ్రామంలో గల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలే అశోక్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ ఆలయ కమిటీ, సిఓను కోరారు . గత సంవత్సరం శివరాత్రి రోజున ఓమేష్ అనే విద్యార్థి కోనేరులో పడి మృతి చెందిన విషయం తెలిసిందే.. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఈనెల 15న మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కోనేరు వద్ద గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.. జాతరలో ముఖ్యంగా త్రాగునీరు పారిశుద్యం, మరుగుదొడ్లు , ట్రాఫిక్ సమస్యలు, వీధి దీపాలు, లైటింగ్, స్నాన ఘట్టాలు, ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కోనేరులో ఉన్న వ్యర్థాలను తొలగించి నీటి శుద్ధికి శానిటేషన్ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీను, కొమ్ము నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి రూ.6090 కోట్ల భారీ బడ్జెట్

***-మైనారిటీ ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం.***
***-గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 656 కోట్లు అదనం.***
***-సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనారిటీల భ్యున్నతికి మరింత కృషి.***
***-2026-2027వార్షిక బడ్జెట్ పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు.***
***-సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు.***

**పల్లె వెలుగు అమరావతి**
ఆంధ్రప్రదేశ్ 2026-2027 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీ ల సంక్షేమానికి రూ. 6090 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని శనివారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీ ల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. అదనంగా రూ. 656 కోట్లు. మైనారిటీ ల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని, 2025-2026 బడ్జెట్లో రూ. 5434 కోట్లు కేటాయించగా, 2026-2027 బడ్జెట్లో ఆదనంగా రూ. 656 కోట్లు కేటాయించి మొత్తం రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనారిటీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనారిటీ లు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ. 3133 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మైనారిటీ ల సంక్షేమానికి ప్రాధాన్యత. ప్రస్తుత బడ్జెట్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం క్రింద రూ.300 కోట్లు, ముస్లిం మైనారిటీ ల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ.183.98 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ ల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల భవన నిర్మాణాలకు రూ. 20 కోట్లు, విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించుటకు మరియు ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ ఖర్చుల కోసం హజ్ కమిటీ కి రూ. 6.97 కోట్లు, మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించుటకు సీ. ఈ. డి. యం. కు రూ. 3.97 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ. 7.83 కోట్లు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ. 2.85 కోట్లు, ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాలు చెల్లించుటకు రూ. 90 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ది. మైనారిటీ సబ్ ప్లాన్ అమలు క్రింద ఇతర శాఖల ద్వారా మైనారిటీ లకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రూ. 638.40 కోట్లు, ఉద్యాన శాఖ ద్వారా రూ. 57.33 కోట్లు,




మత్స్యశాఖ ద్వారా రూ. 39.60 కోట్లు, ఎనర్జీ శాఖ ద్వారా రూ. 1129.21 కోట్లు, పాఠశాల విద్యాశాఖ ద్వారా రూ.631 కోట్లు, పౌరసరఫరాల శాఖ ద్వారా రూ. 294.27 కోట్లు, గృహ నిర్మాణ శాఖ ద్వారా బలహీనవర్గాల గృహ నిర్మాణం కోసం రూ. 352.87 కోట్లు, పరిశ్రమల శాఖ ద్వారా రూ. 2.64 కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా రూ. 1.76 కోట్లు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లు, సీనియర్ సిటిజన్లకు రూ. 5.19 కోట్లు లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ.3133కోట్లు, మైనారిటీ సంక్షేమం కు రూ. 2957కోట్లు, మొత్తం రూ.6090కోట్లు బడ్జెట్ తో 2026-2027 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామని అన్నారు.రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడంపై మైనారిటీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## వీఆర్వో నిర్లక్ష్యానికి పేద కుటుంబం బలైందా

**-వెబ్‌ల్యాండ్ నమోదు కోసం బొజ్జ రాముడి పోరాటం**

**పోరుమామిళ్ల ఫిబ్రవరి.14(పల్లె వెలుగు)**
కలసపాడు మండలం ముదిరెడ్డిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ రాముడు (తండ్రి: కొండయ్య) తన కుటుంబానికి చెందిన భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే..పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లి గ్రామ పొలము సర్వే నంబర్ 1632/సూలో ఉన్న మొత్తం ఎకరం 1.72 సెంట్ల భూమిలో, తన తండ్రి వాటాగా వచ్చిన 0.25 సెంట్ల భూమిపై గౌరవ జూనియర్ సివిల్ కోర్టు, బద్వేలు ద్వారా హక్కు పొందినట్లు బొజ్జ రాముడు తెలిపారు. ఆ మేరకు తన తల్లి పేరున వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని 07-08-2023 తేదీన స్పందన కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి దరఖాస్తు చేసినట్లు చెప్పారు. మండల రెవెన్యూ కార్యాలయ రికార్డుల ప్రకారం ఈ భూమి పట్టా భూమిగా నమోదై ఉందని అధికారులు గుర్తించారు. ఈ భూమిని గతంలో బొజ్జ రాముడి తాత తిరుమలయ్య గారు 1967 సంవత్సరంలో కొనుగోలు చేసినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. అనంతరం కొంత భూమిని ఇతరులకు విక్రయించినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. భూమిపై ప్రస్తుతం నివాస గృహాలు ఉండటంతో, పూర్తి స్థాయి విచారణ నిర్వహించేందుకు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి నివేదికను రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. అయితే తనకు న్యాయబద్ధంగా వచ్చిన భూమిని ఇప్పటికీ వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని బొజ్జ రాముడు వాపోయారు. కావున అధికారులు వెంటనే స్పందించి తన భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఒక విఆర్ఓ చేసిన



పొరపాటు వల్ల పేద కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కలరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. పేదల భూములను లెక్కల్లో తేడాలు చేసి వారి పొట్ట కొట్టుకుంటున్న రెవెన్యూ అధికారులు ఉన్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పేదలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన జిల్లా అధికారులు, దళిత సంఘాల నేతలు**
**-కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ వరకు భారీ ర్యాలీ**
**-తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు సంజీవయ్య: జాయింట్ కలెక్టర్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నిరాడంబరతకు మారుపేరు స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి వేడుకలను కర్నూలు జిల్లాలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం మరియు వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.పూలమాలలతో నివాళి -భారీ ర్యాలీ. ముందుగా కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో సంజీవయ్య గారి చిత్రపటానికి జిల్లా అధికారులు, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద ఉన్న సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి రాధిక గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయం: అధికారులు. ఈ




సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి రాధిక మాట్లాడుతూ.. దేశానికి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రానికి దామోదరం సంజీవయ్య చేసిన సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. ఆయన జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నేతల ప్రశంసల జల్లు నాయకల్లు సోమ సుందరం మాదిగ (దళిత జేఏసీ ఛైర్మన్): "1921 ఫిబ్రవరి 14న పెద్దపాడులో జన్మించిన సంజీవయ్య గారు సాహిత్య, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన ప్రగతి గర్వకారణం."రెడ్డి పోగు కళావతి (ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు): "సమాజం కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడం మన బాధ్యత."ముప్పసాని



సుధాకర్ (ఎమ్మార్పీఎస్ నాయకులు): "అట్టడుగు వర్గాల అభ్యున్నతికి సంజీవయ్య గారు చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది." పాల్గొన్న ముఖ్యులు. ఈ వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, దళిత జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో దళిత సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శనం కు మార్గం సుగమం






-మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.
రెండు రోజులు అటవీ మార్గంలో రాకపోకలకు అనుమతి.
-డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్.

పల్లె వెలుగు అమరావతి

నంద్యాల- మార్కాపురం జిల్లా సరిహద్దులో ఉన్న నాగార్జునసాగర్- శ్రీశైలం పులుల అభయారణ్యంలో ఉన్న శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న గుండ్లబ్రహ్మేశ్వర క్షేత్రానికి దశాబ్దాల కాలం నుంచి ఎంతో పురాతనమైన ప్రాశస్యత నేపథ్యం ఉంది. అశ్వత్థామ మహర్షి చేత ప్రతిష్ఠించబడిన స్వయంభూ శివలింగ క్షేత్రంగా గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రానికి ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత, పురాతన నేపథ్యం ఉంది. ఏడాదిలో కేవలం శివరాత్రి పర్వదినాల్లో, రెండు రోజులు మాత్రమే భక్తుల సందర్శనార్థం మాత్రమే భక్తుల రాకపోకలకు అటవీ శాఖ షరతులతో కూడిన రాకపోకలకు అనుమతి ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఏడాది పులుల లెక్కింపు కారణంగా అటవీశాఖ రాకపోకలకు అనుమతులు ఇవ్వలేదు. గుండ్ల బ్రహ్మేశ్వరం కు నాలుగు మార్గాలు. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వరం క్షేత్రానికి చేరుకునే మార్గాలు ఇవే. 1.నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామం అక్కడి నుంచి ట్రాక్టర్ల సాయంతో కొండ మొక్క అనే ప్రదేశం వరకు స్థానికులు చేరవేస్తారు.అక్కడి నుంచి పది కిలోమీటర్లు నడిస్తే క్షేత్రం చేరుకోవచ్చు. 2.బండి ఆత్మకూరు మండలం నారాయణపురం నుంచి మొత్తం 22 కిలోమీటర్లు ఉంటుంది. 3.నంద్యాల-గిద్దలూరు మార్గంలో దిగువమెట్ట నుంచి జీపులు, ట్రాక్టర్లు కాలినడకన 20 కిలోమీటర్లు ప్రయాణిస్తే గుండ్ల పరమేశ్వరం చేరవచ్చు. 4.మార్కాపురం జిల్లా గిద్దలూరు తాలూకా అర్ధవీడు మండలం పాపినేని పల్లె గ్రామం నుంచి వాహనాల్లో కాలినడకన సుమారు 25 కిలోమీటర్ల ప్రయాణించి గుండ్ల బ్రహ్మేశ్వరం చేరవచ్చు. పులుల లెక్కింపు ప్రక్రియతో నెలకొన్న సందిగ్ధత :నాగార్జునసాగర్- శ్రీశైలం పులుల అభయారణ్యం (ఎన్. ఎస్. ఆర్. టి) లో గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయానికి మహా శివరాత్రి మినహా మిగతా రోజుల్లో మనుషులు, వాహనాల రాకపోకలకు అనుమతించరు. పులులతో పాటు ఇతర అరుదైన జంతు, పశుపక్షాదుల సంరక్షణకు ఆటంకం ఏర్పడకుండా అటవీశాఖ కట్టుదిట్టమైన చర్యలు అమలు చేయడం జరుగుతున్నది. ఈ కారణంగానే ప్రతి సంవత్సరం కేవలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రోజులపాటు భక్తుల రాకపోకలకు షరతులతో కూడిన అనుమతి ఇవ్వడం జరుగుతోంది. అయితే ఈ ఏడాది పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా కారణంగా గుండ్ల బ్రహ్మేశ్వరం కు భక్తులకు అనుమతి ఇవ్వడంపై సందిగ్ధత ఏర్పడింది. మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. మహాశివరాత్రి సందర్భంగా నంద్యాల-మార్కాపురం జిల్లా సరిహద్దు నాగార్జునసాగర్ -శ్రీశైలం టైగర్ రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్న గుండ్ల బ్రహ్మేశ్వరం (జి బి యం) ఆలయ సందర్శనకు రెండు రోజులు అనుమతి లభించింది.పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా భక్తుల సందర్శనకు మొదట అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు. ఈ విషయంపై శివరాత్రికి క్రమం తప్పకుండా గుండ్ల బ్రహ్మేశ్వరానికి వెళ్లే భక్తులు పలువురు అమరావతికి వచ్చి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి సమస్యను తెలిపారు.భక్తుల మనోభావాలకు అనుగుణంగా గుండ్ల బ్రహ్మహేశ్వర క్షేత్రానికి వెళ్లేందుకు రెండు రోజులపాటు అనుమతి ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు రాతపూర్వక విజ్ఞప్తిని మంత్రి ఫరూక్ అందజేశారు. మంత్రి ఫరూక్ విజ్ఞప్తిపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించడంతో ఈ ఏడాది నెలకొన్న సందిగ్ధత వీడింది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14,15 వ తేదీల్లో జిబి యం కు వెళ్లేందుకు భక్తులకు అనుమతి ఇస్తూ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్.
పి.వి.చలపతిరావు ఉత్తర్వులు జారీ చేశారు.
స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. అటవీశాఖ నిబంధనలకు అనుగుణంగా భక్తులు గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రం కు మహాశివరాత్రికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా మార్గం సుగమం చేయించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# కబ్జాకు గురైన తిమ్మాపురం చెరువు



రాజకీయ అండతో అక్రమాలకు పాల్పడుతున్నా దుండగులు చూడు చూన్నట్లుగా అధికారులు

ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 14

ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామ చెరువు కబ్జాకి గురవుతుందని గ్రామ ప్రజలు తెలిపారు. ఎల్పి నం. 776, విస్తీర్ణం 75.0390 ఎకరాలు మొత్తం చెరువు ఉందని గ్రామస్తులు తెలిపారు. గ్రామ చెరువును కబ్జా చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవో అధికారులు, ఎమ్మార్వో అధికారులు కానీ చెరువు వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల గ్రామ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. జిల్లా అధికారులు ఆర్డీవో భరత్ నాయక్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి చెరువు కబ్జా కి గురికాకుండా కాపాడాలని గ్రామ ప్రజలకు తాగునీరు, సాగునీరు, పశువులకు పక్షులకు తాగునీరు కొరకు చెరువును కాపాడవలసినది గా గ్రామ ప్రజలు అధికారులను విన్నవించుకుంటున్నారు. ప్రజలకు, మూగ పశువులకు, పక్షులకు, తాగునీరు ఉపయోగపడేలావెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. తిమ్మాపురం రోడ్డు అధ్వాన దుస్థితి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాంమని గ్రామస్తులు తెలియజేశారు. స్పందించకపోతే రోడ్డుపై ఉద్యమానికి సిద్ధమని గ్రామస్తులు తిమ్మాపురం గ్రామంలో చెరువు ఆక్రమణకు గురవుతుందని చిప్పగిరి మండలం పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో పాత సర్వే నెంబర్ ౹౹ా గా నమోదై ఉన్న భూమి, రీ సర్వే అనంతరం ఎల్పి నెంబర్ 776గా నమోదైందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఎల్పి నెంబర్‌కు సంబంధించిన మొత్తం విస్తీర్ణం 75.0390 ఎకరాలు కాగా, ఇది పూర్తి స్థాయిలో చెరువు భూమి అని వారు పేర్కొన్నారు. అయితే కొందరు రాజకీయ నాయకులు, కూటమి ప్రభుత్వ అండతో దౌర్జన్యం చేసి చెరువు నుంచి మట్టి తోలుకోవడానికి రాస్తా లేకున్న కూడా వేరే వారి పొలంలో అడ్డంగా దారి పెట్టి ఆ పొలం వ్యక్తి వారిని నా పొలంలో దారి లేదు అని చెప్పగా ఆయనపై దౌర్జన్యం చేసి ఆ పొలంలో దారి చేసి, చెరువు నుంచి అక్రమంగా మట్టిని తోడేస్తూ, పొలాలుగా అమ్మకాలు జరుపుతున్నారనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామస్తుల వాదన ప్రకారం, ఈ చెరువు గ్రామానికి ప్రధాన నీటి వనరు. వర్షాకాలంలో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉన్న ఈ చెరువు నాశనం అయితే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి తోలుతూ, భూసమతలీకరణ పనులు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ, సంబంధిత రెవెన్యూ మరియు ఇరిగేషను డిపార్ట్ వారు మరియు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా, తిమ్మాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరుకుందని ప్రజలు చెబుతున్నారు. గుంతలతో నిండిన రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, వర్షాకాలంలో మరింత కష్టాలు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. చెరువు భూమిని రక్షించడంలోనూ, రోడ్డు మరమ్మతుల్లోనూ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చెరువు ను కాపాడాలి గ్రామ ప్రజల దాహర్తి ని తీర్చాలని ,రహదారి బాగుచేయాలనీ గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు ప్రభుత్వ అధికారుల కు వినియోగించుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెరువు భూమిపై జరుగుతున్న అక్రమాలను నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులంతా కలిసి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కనబెట్టి కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం సహజ వనరులను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని చెరువును, రహదారిని కాపాడాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐగా చిన్న పీరయ్య బాధ్యతలు స్వీకరణ

ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14 పల్లె వెలుగు



ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా చిన్న చిన్న పీరయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ యుగంధర్ ను మర్యాదపూర్వక కలిశారు. గతంలో ఆయన సిరివెళ్ల ఎస్ఐగా పని చేశారు.ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# 'పది'లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



వెల్దండ ఫిబ్రవరి 14 పల్లె వెలుగు దినపత్రిక:

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ఎ. రమేష్ కుమార్ సూచించారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, పదో తరగతి విద్యార్థి నులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పరీక్షలపై భయాన్ని వదిలేస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పదవ తరగతి ఫలితాలు నుండి ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# టి,లింగం దిన్నె కు చేరిన పార్వేట ఉత్సవ పల్లకి

రుద్రవరం.పల్లె వెలుగు :



అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని టి లింగం దిన్నె గ్రామానికి చేరుకున్నారు. శుక్రవారం తిప్పారెడ్డిపల్లి గ్రామం నుండి అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తుల పల్లకి లింగం దిన్నె గ్రామ పొలిమేర వద్దకు చేరుకోగానే గ్రామ పెద్దలు , అధికారులు మేల తాళాలతో ఎదురేగి స్వామివారి పల్లకిని గ్రామంలోకి తీసుకొచ్చారు.
ఈ సందర్భంగా ఉత్సవమూర్తుల పల్లకి గ్రామంలోని పలు తెలువులపైన కొలువుదీరడంతో స్వామివారికి గ్రామస్తులు , పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి రాకతో గ్రామంలో తిరుణాల సందడి, బంధువుల రాకతో గ్రామం కిక్కిరిసిపోయింది. తిరుణాల వాతావరణం నెలకొనడంతో గ్రామంలో ఎస్పై జయప్ప పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బి నాగిరెడ్డి పల్లెలో అగ్ని ప్రమాదం పశువుల కొట్టం దగ్ధం




రుద్రవరం. పల్లె వెలుగు :

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం బి నాగిరెడ్డి పల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి పశువుల పాక దగ్ధం అయినట్లు బాధితుడు లింగాపురం సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు మీడియాతో మాట్లాడుతూ పశువుల పాకలో రాత్రి 12 గంటల సమయంలో పసువుల పాక అంటుకొని మంటలు చెలరేగాయని గమనించిన స్థానికులు మంటలు ఆర్పగా అప్పటికే నాలుగు సూడి గేదల గాయాలు కాగా ఒక ఆవు సజీవ దహనం అయిందని ఒక గేదె పిల్ల పరిస్థితి విషమంగానే ఉందన్నారు. సుమారు రెండు లక్షల రూపాయల నష్టం వాటిలిందని ప్రభుత్వం వారు స్పందించి నష్టపరిహారం అందించాలని బాధితుడు సుధాకర్ కోరారు. బాధితుడు అందించిన సమాచారం మేరకు రుద్రవరం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ ఘటన స్థలానికి చేరుకొని కాలిన గేదెలకు వైద్య సేవలు అందించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ బి నాగిరెడ్డిపల్లె గ్రామంలో బాధితుడు సుధాకర్ కు సంబంధించిన పశువుల పాకలో రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక జెర్సీ ఆవు సజీవంగా దహనమైనట్లు రెండు సుడిగేదెలు, రెండు పాడి గేదెలు అలాగే ఒక దూడపిల్లకు ముఖం కారడంతో ప్రమాద స్థితిలో ఉందన్నారు. మండలంలో ఈ మధ్యకాలంలో పాడి రైతుల పశు వుల పాకలు దగ్ధం అయిన సంఘటనలు వీటికి ముఖ్య కారణం దోమలు విపరీతంగా పెరగడంతో రైతులు దోమలు నివారించడానికి పొగ పెట్టడం పరిపాటియింది. నిప్పు పెట్టిన తర్వాత రైతులు అందుబాటులో ఉండి జాగ్రత్త వహిస్తే ఇలాంటి సంఘటనలు జరగవున్నారు. ఇలా ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడే కంటే ప్రమాదాలు జరగకుండా పాడి రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే బి నాగిరెడ్డిపల్లె చేరుకొనివీఆర్వో నీలకంఠేశ్వర్, ఏ హెచ్ ఏ సోను, గోపాలమిత్ర హరీష్, రాజు సహాయక చర్యలు చేపట్టారు.

## లింగందిన్నె గ్రామంలో తిరుణాల సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు



రుద్రవరం.పల్లె వెలుగు :
తిరుణాల సందర్భంగా రెండు గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు వైసిపి నాయకుడు బైరి బ్రహ్మం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెడ్డి పల్లె, తువ్వపల్లి గ్రామాల్లో దాదాపు 60 వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు వీధి బల్బులు ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

## బేతంచెర్ల పట్టణం లోని సిద్ధప్ప గుడి సమీపాన గడ్డివాముల దగ్ధం



బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి14):-
బేతంచెర్ల పట్టణంలోని శనివారం సిద్ధప్ప గుడి వెనకాల బాలపాలపల్లె రోడ్డు ప్రక్కన గడ్డివాముల దగ్ధం అయ్యాయి. బిఆర్ పేట కాలనీకి చెందిన దెబ్బే ఎల్లా కృష్ణ గడ్డివాములు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం జరిగింది. మంటలు ఎక్కువ కావడంతో కాలనీవాసులు అదుపులోకి రాకపోవడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. సుమారు 50 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఎల్లా కృష్ణ తెలిపారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





మహానంది, పల్లె వెలుగు
మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం రాత్రి అక్షయ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో 100 మందికిపైగా బాలికలు వేసిన కూచిపూడి నృత్యాలు అందరిని అలరించాయి.క్షేత్రాల్లో, మహాశివరాత్రి సందర్భంగా చేసిన ఈ నృత్యార్చనల కార్యక్రమాన్ని టాలెంట్ సర్చ్ ఫౌండేషన్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ చింతాభట్ల.వెంకటాచారి రికార్డ్ చేశారు. ఈ కార్యక్రమంలో నృత్యాలు చేయించిన అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ శ్రీరామ్, దేవస్థానం ఏఈవో మధు, ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాల తెలుగు బుక్ఆఫ్ రికార్డ్స్ కన్వీనర్ బ్రహ్మానందాచారి, నృత్య గురువులు కరిముల్లా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య

నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
నేటి యువతరానికి మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ఆదర్శప్రాయులని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు అన్నారు. శనివారం దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా వెంకటరమణ కాలనీలోని నగరపాలక తాత్కాలిక కార్యాలయంలో సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దామోదరం సంజీవయ్య దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. సమాజానికి స్ఫూర్తి ప్రదాత అయిన సంజీవయ్య జిల్లాలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14వ తేదీన నిరుపేద కుటుంబంలో జన్మించారన్నారు. కార్మిక శాఖా మంత్రిగా ఉన్న సమయంలో ఆయన బోనస్‌లు ప్రకటించారని, వృద్ధాప్య పెన్షనన్ను ప్రవేశ పెట్టారన్నారు. ఆయన మన జిల్లాలో పుట్టడం ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, సిబ్బంది వెంకటేశ్వర్లు, వినోద్, విజయ్, నవీన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఘన నివాళులు -పుల్వామా ఉగ్ర దాడి దేశ చరిత్రలో ఒక చీకటి రోజు

సీఐ యుగంధర్ ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 14 పల్లె వెలుగు
జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ఆత్మహతి ఉగ్రదాడికి ఏడేళ్ల సందర్భాన్ని పురస్కరించుకొని 2019 ఫిబ్రవరి 14వ తేదీన సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలోని జాతీయ రహదారిపై అవంతి పొర వద్ద భద్రత దళాలపై జేసే మహమ్మద్ ఉగ్రవాది ఆత్మహతి దాడిలో అసువులు బాసిన 40 మంది సి ఆర్ పి ఎఫ్ అమర వీర జవానులకు అశ్రునివాళి అర్పిస్తూ సెల్యూట్ చేస్తూ బ్లాక్ డే కార్యక్రమాన్ని శనివారం నాడు ఆళ్లగడ్డ పట్టణం లోని నాలుగు రోడ్ల కూడిలి వద్ద ప్రజ్ఞ హై స్కూల్ వై పి ఎం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం మరియు ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ పట్టణ సిఐ ఎం యుగంధర్ ఉయ్యాలవాడ ఎస్సై పి రామిరెడ్డి రుద్రవరం ఎస్సై జయప్ప ఆళ్లగడ్డ రూలర్ ఎస్సై వరప్రసాద్ డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి వైపిపిఎం హెచ్ఎం వీర రాఘవయ్య ప్రజ్ఞ హెచ్ఎం భాష అరుణోదయ హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ ఇమ్రాన్ భాష తో కలిసి పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది అమరవీర జవానుల చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించి జై జవాన్ జోహార్ జోహార్ జవాన్ భారత్ మాతాకీ వందేమాతరం జయహో



భారత్ అంటూ 40 మంది సి ఆర్ పి ఎస్ జవాన్లకు పేరుపేరునా జోహార్లు తెలిపి జవాన్లు అందరికీ సెల్యూట్ చేసి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా సిఐ యుగంధర్ మాట్లాడుతూ దేశ సరిహద్దులో సైనికుల రక్షణ సాహసం పరాక్రమం దేశభక్తి మహోన్నతమైనవి విద్యార్థులందరూ భారత సైనికులను గౌరవించాలి మరియు రైతులను కూడా గుర్తుంచుకోవాలని తెలిపారు పుల్వామా ఉగ్రదాడి భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజుగా విషాద సంఘటనగా భారతీయుల హృదయాలలో చెరగని ముద్ర నిలిచిపోయిందన్నారు దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటూ తమ ప్రాణాలను తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన భారత దేశ సైనికుల త్యాగం పోరాటం అనితర




సాధ్యం అన్నారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షుడు టి అమీర్ భాష మాట్లాడుతూ పుల్వామా ఉగ్రదాడికి అసువులు బాసిన అమరవీర జవానుల త్యాగాలను దేశవ్యాప్తంగా స్మరించుకుంటూ బ్లాక్ డే గా నేడు జరుపుకుంటూ సైనికులే నిజమైన హీరోలు నిజమైన దేశభక్తులు విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని భారత సైనికులుగా ఆళ్లగడ్డ ఖ్యాతిని ప్రపంచానికే చాటి చెప్పి జన్మభూమి ఋణం తీర్చుకునే అవకాశం మాత్రమే ఒక్క సైని ఒక్క సైనికుడుకు దక్కుతుంది డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సైనికుల పరాక్రమం త్యాగం ప్రేరణదాయకం విద్యార్థులు సైనికుల తీయాగలను నిత్యం స్మరించుకోవాలన్నారు.

# శంఖు మీద శివయ్య సూక్ష్మ చిత్రాలు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 (పల్లె వెలుగు ):
నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ మహ శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చిన్న శంఖు మీద చుట్టూ ఆక్రాలిక్ పెయింటింగ్స్ తో మైక్రో బ్రష్ ల ద్వారా శివుని యొక్క కొన్ని ప్రధాన అంశాలు చూపించారు. ఈ చిత్రం వేయడానికి 5 గంటల సమయం పట్టిందని అన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ క్షీరసాగరమథనం అంటే అమృతం కోసం దేవతలు, రాక్షసులు మందర అనే పర్వతాన్ని కవ్వంగా చేసుకొని, సర్ప రాజైన వాసుకీని తాడుగా చేసుకొని పాల సముద్రాన్ని చిలికారు. మందర పర్వతం మునిగి పోకుండా శ్రీ మహా విష్ణువు కుర్మా (తాబేలు )అవతారం దాల్చి తన వీపుపై మోసాడు. క్షీర సాగర మథనం చేస్తున్నప్పుడు కాల కూట విషం వస్తుంది. ఇది సృష్టి మొత్తాన్ని నాశనం చేయగల భయంకరమైన విషం. అటువంటి విషాన్ని పరమ శివుడు తన శంఖం ద్వారా విషాన్ని మింగి తన గొంతులో నిలుపుకొని సృష్టి ని కాపాడుతాడు. గొంతులో విషాన్ని నిలుపుకున్నాడు కాబట్టి గొంతు దగ్గర నీలంగా మారుతుంది. అందుకే శివున్ని నీలకంఠ, గరళ కంఠ అని పిలుస్తారు. శివుడు చేసిన



త్యాగం వలన సృష్టి నాశనం కాకుండా నిలిచింది. అలాగే ఈ చిత్రం లో శివ పార్వతుల అర్ధనారీశ్వర రూపాన్ని, మరియు మహా శివరాత్రి రోజునే శివ పార్వతుల వివాహం జరిగింది కాబట్టి శివ పార్వతుల వివాహం, మహా విష్ణువు, బ్రహ్మ దేవుడు, తదితరులు వున్నట్లు వేశాను. మరియు పవిత్రమైన ద్వాదశ జ్యోతిర్లింగాలు, ఓం ఆకార అక్షరాలు ఇలా శివయ్య యొక్క ప్రాధాన్యత గురించి చిన్న శంఖు లో చూపించాను. నేను శివయ్య భక్తుని కాబట్టి ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున వినూత్న మైన రీతిలో బొమ్మలు వేస్తువుంటాను. ఈసారి క్షీర



సాగరమథనం నుండి వచ్చే కాల కూట విషాన్ని శివుడు తన శంఖం ద్వారా తన గొంతులో నిలుపుకున్నాడు కాబట్టి చిన్న శంఖులోనే ఈ సూక్ష్మ చిత్రాలన్ని వేశాను. అందరికి మహా శివరాత్రి శు భాకాంక్షలు. భక్తులందరికి ఆ పరమ శివుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. ఓం నమఃశివాయ.

# మహానందిలో ఘనంగా స్వామి, అమ్మవార్లకు గ్రామోత్సవం



మహానంది, పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో ఘనంగా గ్రామోత్సవాలు జరిగాయి. శనివారం ఉదయం సింహవాహనం, రాత్రి శేషవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.దఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు



రవిశంకరఅవధాని, వైద్యనాథ శివాచార్య, నాగేశ్వరశర్మ, ప్రధానార్చకులు అర్జునశర్మలు వేదోక్తంగా సుప్రభాతసేవ, బిందెసేవ, అష్టవిధ మహామంగళ హారతులు, రుద్రాభిషేకం వంటి పలురకాల విశేష పూజలను నిర్వహించారు. అనంతరం భక్తుల శివపంచాక్షరీ మంత్ర పఠనం



మధ్య భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యలయంలో దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే.దామోదరం సంజీవయ్య గారి 105 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, నిరాడంబరతకు మారుపేరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య అన్నారు.దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువుతోపాటు సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు.సమాజం కోసం అంకితభావంతో పనిచేసిన ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలు అందించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన ఆయన సేవలను స్మరించుకావాలన్నారు. ఈ వేడుకల్లో ఆర్ ఐలు నారాయణ, జావేద్ , ఆర్ ఎస్సై లు, ఏ ఆర్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పల్లె వెలుగు


# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు.
వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు



తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి ఫిబ్రవరి 13 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ



విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 1,189 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 1,075 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 260 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,069 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 1,908 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# సెలవుల్లో పన్ను వసూళ్లు యథాతథం

**నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్న రాముడు**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
సెలవు రోజుల్లో కూడా పన్ను వసూళ్లను యథావిధిగా కొనసాగుతున్నాయని మేనేజర్ ఎన్.చిన్న రాముడు పేర్కొన్నారు. నగరంలోని వెంకటరమణ కాలనీలో తాత్కాలిక నగరపాలక కార్యాలయంలో పన్ను వసూళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించి, అక్కడి ఏర్పాట్లు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పన్ను చెల్లింపులు నగరాభివృద్ధికి కీలకమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బకాయిలను చెల్లించాలని కోరారు. సెలవు దినాల్లో కూడా కేంద్రం పనిచేయడం ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం







**సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు.**

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14 పల్లె వెలుగు**
గ్రామాల్లో నెలకొని వున్న సమస్యలు పరిష్కరించటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అంతర్గత రోడ్లు, మంచినీటి వసతి, విద్యుత్తు, విద్య, వైద్యం వంటి సౌకర్యాల కల్పనకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు అన్నారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని బి ఆర్ కె పురం పంచాయతీలో , సిమెంట్ రోడ్ ల ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు లభ్యతను బట్టి, గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ప్రభుత్వం అమలపరుస్తున్న సంక్షేమ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణం నిమిత్తం గ్రామానికి మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం పంచాయతీ సర్పంచ్ దర్ర రమ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పాయం రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని. వేణు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, వార్డ్ నెంబర్ దర్ర. రవి, సీనియర్ నాయకులు జల్లిగంపల. కళాధర్ రావు, ఆంజనేయులు, నవీన్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సమ్మాలు,కాంట్రాక్టర్ గాంధర్ల. నాగేశ్వరరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ ని


# మర్యాదపూర్వకంగా కలిసిన -కర్నూలు ఎస్పీ.



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
ఫిబ్రవరి 14, ఫిబ్రవరి 15 తేదిలలో అనంతపురం జిల్లా, గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్ లో వెలసిన బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు గా కొనసాగుతున్న జాటోతు హుస్సేన్ నాయక్ అనంతపురం కు వెళుతూ ఈ రోజు కర్నూలు ప్రభుత్వ అతిథి గృహం కు చేరుకున్నారు. ఈ సంధర్బంగా శనివారం ఉదయం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆయనకు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు వేగవంతం, బాధితులకు చట్టపరమైన సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీ గారితో పాటు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, శేషయ్య పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు ప్రపంచ యునెస్కోగుర్తింపు

# పొందిన రామప్ప దేవాలయం







**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14పల్లె వెలుగు**
ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని ప్రాచీన కట్టడ శైలికి ప్రతీకగా నిలిచిన రామప్ప దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరై పరమేశ్వరునికి ప్రత్యేక పూజలుసమర్పించనున్నారు. దమహాశివరాత్రి రోజున ఉదయం 4:00 గంటల నుండి ఆలయంలో అభిషేకాలు, లింగార్చన, రుద్రపారాయణం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి జాగరణతో పాటు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, వైద్య శిబిరం వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినాయి. భక్తులు శాంతి, భద్రతా నియమాలను పాటిస్తూ ఉత్సవాలలో పాల్గొనాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు. మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని కార్యనిర్వహణ అధికారి, బిల్లా శ్రీనివాస్ మరియు దేవస్థానం కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య కోరారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

**-శివాలయ ఆలయ కమిటీ ములుగు**



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14**
ములుగు పట్టణ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున మహాశివరాత్రి ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. నగరేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శివపార్వతులకు ప్రత్యేక పూజలు మరియు అభిషేకములు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో జరుపబడున్నారు. జాగరణ చేసే భక్తులకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలలో హనుమకొండలోని తాండూరు రేణుక శిష్య బృందం చే కూచిపూడి, భరతనాట్యం, కళా ప్రదర్శన పేరణి శివతాండవం నిర్వహించబడును. పొన్నం రాణా ప్రతాప్ చే బిగ్ బాక్సింగ్, బంజారా రమేష్ కళాబృందం చే మిమిక్రీ, ఆర్టిస్ట్ అనుకరణ, దామెర ప్రదీప్ సాగర్ ఆధ్వర్యంలో వినసోంపైన ఆ శివయ్య భక్తి గీతాల తోపాటు స్థానిక కళాకారులచే ప్రదర్శించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వడ్డేపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు

**-వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో మర్యాదపూర్వక భేటీ**

**-పీసీసీ అధ్యక్షుడు, మంత్రి, ఎంపీ తదితరుల హాజరు**

**-ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్ల సమావేశం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 14**
జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీకి చెందిన ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ కు చెందిన 8 మంది కౌన్సిలర్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తదితరులు హాజరయ్యారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక సమస్యలపై చర్చించినట్లు సమాచారం. సీఎంను కలిసిన వడ్డేపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లలో కుర్వ పావని (1వ వార్డు), శారద (2వ వార్డు), మంజుల (4వ వార్డు), యుగేందర్ రెడ్డి (5వ వార్డు), దేవమ్మ (6వ వార్డు), విజయ్ భాస్కర్ (7వ వార్డు), జయశ్రీ (8వ వార్డు), ఎరుకల తిమ్మప్ప (10వ వార్డు) ఉన్నారు. జిల్లా అభివృద్ధి, మున్సిపల్ సమస్యల పరిష్కారం, ప్రజా అవసరాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసినట్లు వర్గాలు పేర్కొన్నాయి.

## గుండాల శివాలయంలో నేటి నుంచి 15 రోజులు నిత్య అన్నదానం

అన్నదాతలు జంగన్న, మహేష్ యాదవ్




వెల్దండ ఫిబ్రవరి 14 ప్రతినిధి/రామాంజనేయులు ( పల్లె వెలుగు దినపత్రిక):
దక్షిణ కాశీగా పేరుగాంచిన వెల్దండ మండలంలోని గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని నేటి నుంచి 15 రోజులపాటు మధ్యాహ్నం 01:00 గంటలకు నిత్య అన్నదాన కార్యక్రమం జరుపబడునని దాతలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుండాల శివాలయా సన్నిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి బ్రహ్మోత్సవా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, భక్తులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. దేవుడు మాకు ఈ సేవ చేసే భాగ్యాన్ని కలిగించినందుకు కృతపాత్రులమని పేర్కొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా సీఎం శుభాకాంక్షలు

-రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి శుభాభినందనలు
-సుభిక్ష తెలంగాణ కోసం మహాదేవునికి ప్రార్థనలు
-భక్తులకు ఆయురారోగ్యాలకై ఆకాంక్ష




హైదరాబాద్, ఫిబ్రవరి 14
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని మహాదేవునిని ప్రార్థించారు. మహా శివరాత్రి ఉపవాస దీక్షలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులందరికీ శివయ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. భక్తి, విశ్వాసాలతో నిర్వహించే ఈ పర్వదినం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులకు, సేవలందిస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యాలతో పండుగను జరుపుకోవాలని ప్రజలను ముఖ్యమంత్రి కోరారు.

## పురపోరులో పొంగులేటి మ్యాజిక్ 70 శాతం సక్సెస్ రేటు

- 249 వార్డుల్లో ప్రచారం 174 చోట్ల హస్తం జెండా
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం
- శీనన్న వ్యూహంతో ప్రత్యర్థుల కోటలు బద్దలు

హైదరాబాద్, ఫిబ్రవరి 14
మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకుని కేవలం పది రోజుల్లో 249 వార్డుల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఆ ప్రచార ఫలితంగా 174 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో సుమారు 70 శాతం సక్సెస్ రేటు నమోదు కావడం విశేషం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో 24 చోట్ల కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో 22 స్థానాలు గెలుచుకోగా, కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేసుకున్నారు. ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పట్టు బలపడినట్లు స్పష్టం అయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా శీనన్న వ్యూహం ఫలించింది. భూపాలపల్లిలో 16 వార్డులు గెలుచుకోగా, పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలు సాధించి కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటింది. ప్రత్యర్థుల బలమైన కోటలుగా భావించిన ప్రాంతాల్లోనూ పార్టీ విజయపథంలో దూసుకెళ్లడం గమనార్హం. మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో 174 స్థానాల్లో విజయం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి ఫలితమే ఈ విజయమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఫలితాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ పురపాలికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించినట్లు స్పష్టం అయింది.

# ములుగు మున్సిపల్ పీఠం ఎవరికి వరిస్తుందో

-కాంగ్రెస్‌లో నలుగురు మహిళా కౌన్సిలర్ల మధ్య పోటీ
-బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో పెరిగిన ఆసక్తి
-చైర్మన్ పీఠానికి ఆశావహుల లాబీయింగ్ ముమ్మరం
-మంత్రి సీతక్క నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 14
ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈ నెల 16న జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పీఠం కోసం పోటీ తీవ్రంగా మారింది. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో చైర్మన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్‌కు చెందిన నలుగురు మహిళా కౌన్సిలర్లు పీఠం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నాలుగో వార్డు నుంచి గెలిచిన గుంటోజు పావని నిరంజన్ చారి, మూడో వార్డు నుంచి గెలిచిన యాసం వసంత రవికుమార్, ఆరో వార్డు నుంచి గెలిచిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, ఎనిమిదో వార్డు నుంచి గెలిచిన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లడం ఖాయమైంది. మొత్తం 20 వార్డుల్లో కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, టీఆర్ఎస్ 5, స్వతంత్రులు 2, బీజేపీ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. చైర్మన్ పీఠం కోసం లాబీయింగ్ ముమ్మరం చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆశావహులు తమ తమ వర్గాల మద్దతుతో మంత్రి సీతక్కను కలుస్తూ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ కుటుంబానికి ప్రాంతీయంగా రాజకీయ ప్రాధాన్యం ఉండగా, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీగా పనిచేసిన వారి కుటుంబానికి పదవి ఇవ్వాలని అనుచరులు కోరుతున్నట్లు తెలిసింది. అలాగే స్వాతంత్ర్య సమరయోధుడు గుంటోజు నరసయ్య కుటుంబానికి చెందిన గుంటోజు పావని నిరంజన్ చారి కుటుంబ సభ్యులు కూడా చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. మంత్రి సీతక్కతో దీర్ఘకాల రాజకీయ అనుబంధం కలిగిన యాసం వసంత రవికుమార్ కుటుంబం కూడా చైర్మన్ పీఠం కోసం గట్టిగా ప్రయత్నిస్తోంది. మరోవైపు మంత్రి సీతక్కకు సన్నిహితుడిగా గుర్తింపు పొందిన నాయకుడు బిక్షపతి తన సతీమణి చంద్రకళకు చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.



మంత్రి నిర్ణయంపై ఆసక్తి... చైర్మన్ ఎన్నికకు ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను క్యాంపులో ఉంచినట్లు సమాచారం. పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని అనుసరించి చైర్మన్ ఎంపిక జరగనున్నట్లు తెలుస్తోంది. నలుగురు మహిళా కౌన్సిలర్ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా మారడంతో మంత్రి సీతక్క ఎవరికి అవకాశం కల్పిస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. సోమవారం జరగనున్న చైర్మన్ ఎన్నిక ఫలితంపై జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ములుగు మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందన్నది రాజకీయంగా కీలకంగా మారింది.

# ఏపీలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల





నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 14
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యార్థులకు పెద్ద ఉపశమనం కలిగించేలా, మంత్రి నారా లోకేష్ 2024 నుండి 25 విద్యా సంవత్సరానికి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నరూ.1,198 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసినందుకు గానూ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు కాశీంవలి ఆధ్వర్యంలో శనివారం నాడు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు, డిప్యూటీ సీం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థులు, టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. దీంతో పాటు తాజాగా అసెంబ్లీలో ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి వీరశైవ లింగాయత్, లింగబలిజ సామాజికవర్గానికి సంబంధించిన రిజర్వేషన్లకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీలో ప్రస్తావించడంపై కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల, గ్రామ కూటమి నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# శ్రీశైలంలో కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఐదవ రోజు

## గజవాహన సేవపై దర్శనమిచ్చిన స్వామి అమ్మవారు



గ్రామోత్సవంలో పాల్గొన్న దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు ఈవో శ్రీనివాసరావు ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు





పల్లె వెలుగు శ్రీశైలం
నంద్యాల జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి ఏడవ రోజు భ్రమరాంబ సమేతుడైన మల్లికార్జునస్వామి గజ వాహనం భక్తులకు దర్శనమిచ్చారు శ్రీశైలం ఆలయం విద్యుత్ దీపకాంతులతో మిరిమిట్లు గొలుపుతూ భక్తులను ఆకట్టుకుంది ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజ వాహనంలో ఆవహింపజేసి అర్చకస్వాములు వాహన పూజలు నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చారు అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కన్నులపండువగా గ్రామోత్సవానికి తరలివేళ్ళగా రాజగోపురం గుండా గజ వాహనం స్వామిఅమ్మవార్లను ఊరేగింపుగా బాజా బజంత్రీల నడుమ బ్యాండ్ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా శ్రీశైలం పురవీధుల్లో విహారించేందుకు గజ వాహనంపై స్వామి అమ్మవార్లు విహారిస్తుండగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవమూర్తుల ముందు కేరళ చండీ మేళం, కొమ్ము కోయ నృత్యం, కళాకారుల నృత్యాలు,కోలాటాలు, చెక్కభజనలు నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ వాహనసేవ పూజ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు దంపతులు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కల్యాణపులోవకు మహాశివరాత్రి శోభ ఏర్పాట్లు పూర్తయ్యాయి



రావికమతం, ఫిబ్రవరి 14
మండలంలోని చీమలపాడు పంచాయతీ శివారు కల్యాణపులోవలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కల్యాణపులోవలో కొలువుదీరిన పోతురాజుబాబు, పెద్దింటమ్మ వార్ల ఉత్సవాలను ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. జలాశయం దిగువన ఉన్న ఆలయ పరిసరాల్లో పలు చెట్లు, తుప్పలను తొలగించి, 48 ఎకరాల మైదానాన్ని చదును చేయించారు. గత ఏడాది వరకు కల్యాణపు లోవ వరకే ఆర్టీసీ బస్సులు, కార్లు, బైక్‌లను అనుమతించేవారు. దీంతో ఆలయానికి, రిజర్వాయర్‌కు మూడు కిలోమీటర్ల ముందే బస్సులు, కార్లు, బైక్‌లు ఆపేయడంతో అక్కడ నుంచి చిన్నారులు, వృద్ధులతో వచ్చేవారు ఇబ్బంది పడేవారు.వెనుతిరిగేవారు. అన్ని ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ బస్సులు, కార్లు, బైక్‌లు నేరుగా ఆలయం, రిజర్వాయర్ వద్దకే వచ్చేలాఆలయం వద్ద భక్తులు సేదతీరడానికి భారీ షామియానాలు ఏర్పాటు చేయించారు.

# స్థలం కబ్జాపై కోనేరు నాగేంద్రప్రసాద్ స్పష్టత ఇవ్వాలి

**టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్**

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 14
స్థలం కబ్జాపై కోనేరు నాగేంద్రప్రసాద్ స్పష్టత ఇవ్వాలని టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవ రావ్ దేశాయ్ కోరారు.ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.ఎమ్మిగనూరు కోతుల బావి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ స్థలం సర్వే (నంబర్ 321బి )కబ్జాకు గురైనట్లు మాజీ కౌన్సిలర్ కోనేరు వరప్రసాద్ మాట్లాడడం జరిగింది.ఆ స్థలాన్ని 2017 సంవత్సరంలో దేశయ్ కుటుంబీకులు కబ్జా చేశారని ఆయన మాట్లాడారని తెలిపారు. దేశాయి కుటుంబీకులు అన్నారు,ఎవరు ఆ దేశాయ్ లు? ఏ గ్రామానికి చెందిన వ్యక్తులు స్పష్టంగా ఆయన తెలపాలని కోరారు.జిల్లాలో చాలా గ్రామాలలో దేశయ్ లు ఉన్నారన్నారు.కాకపోతే వారు అందరూ ఒకే వర్గానికి చెందిన వ్యక్తులు కారు,ఆ ఊరి



సాంప్రదాయాలు,పద్ధతులు ప్రకారం కొన్ని గ్రామాలలో కొంతమంది వ్యక్తులను దేశయలుగా పిలుస్తున్నారని తెలిపారు.ఎమ్మిగనూరులో స్థలాన్ని అబ్జా చేసిన వ్యక్తులు ఎవరో వారి పేరు ఏమిటో బహిరంగంగా ఆయన మాట్లాడడానికి ఎందుకు భయపడుతున్నాడో అర్థం కావట్లేదని అన్నారు. ఆయన స్పష్టత లేని మాటలు మాట్లాడటం వలన మా మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.స్థల వివాదంపై నేను ఆయనను ప్రశ్నించడం లేదు. ఆ స్థలాన్ని దేశయ్ కుటుంబీకులు కబ్జా చేశారని అనటంపై ఆయనను ప్రశ్నిస్తున్నానని తెలిపారు. ఆ ప్రదేశంలో మా తాతగారైన దేశయ్ కృష్ణమూర్తికి సర్వేనెంబర్ 321లో 376 స్క్వేర్ పీట్ స్థలం రికార్డుల ప్రకారం ఉందని తెలిపారు.వాటికి సంబంధించిన రికార్డులు మా దగ్గర ఉన్నాయని తెలిపారు.ఏ రోజు కూడా మా తాత గారికి చెందిన స్థలం కావాలని మా కుటుంబీకులు ఎవరు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.దేవాలయాలకు మా ఆర్థిక సహాయాన్ని అందిస్తాము కానీ వ్యతిరేకంగా వెల్లబోమని తెలిపారు.అక్కడ స్థలాన్ని నందవరం గ్రామానికి చెందిన దేశయ్ కుటుంబీకులు వదులుకున్నామన్నారు.స్పష్టత లేని కోనేరు మాటల వలన మా కుటుంబాలకు ఇబ్బంది కలిగిందని తెలిపారు.ఆ స్థలాన్ని కబ్జా చేసిన దేశయ్ కుటుంబీకుల పేరు,ఊరు స్పష్టంగా తెలపాలన్నారు.

# హైటెక్ సిటీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్

**-లెమన్ ట్రీ నుంచి శిల్పారామం వరకు రోడ్డు విస్తరణ**
**-ఐదు శాఖల సంయుక్త ఇన్‌స్పెక్షన్, పనుల వేగవంతం**
**-దుర్గం చెరువు పరిరక్షణకు ఎస్టీపీసేవరేజ్ ప్రణాళికలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 14పల్లె వెలుగు
మాదాపూర్హైటెక్ సిటీ ప్రాంతాల్లో రోజూ లక్షా ముప్పై వేల మందికి పైగా ప్రయాణించే నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ అమలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, జలమండలి, పోలీసు, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు, టీజీఐఐసీ సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాయి. లెమన్ ట్రీ హోటల్ నుంచి శిల్పారామం వరకు రోడ్డు విస్తరణ పనుల పురోగతిని అధికారులు పరిశీలించారు.



సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ, ఏసీపీ, మున్సిపల్ జోనల్ కమిషనర్ హేమంత్ తదితరులు ట్రిడెంట్ హోటల్ నుంచి శిల్పారామం వరకు ఉన్న మార్గాన్ని సందర్శించారు. ఎయిర్ వాల్వులు, ఎలక్ట్రిక్ పోల్స్ తరలింపు, రహదారి విస్తరణ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. హైటెక్ సిటీ నుంచి మెడికవర్ ఆసుపత్రి వరకు చేపట్టాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయితే మాదాపూర్, మైండ్ స్పేస్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు. దుర్గం చెరువు పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. చెరువులోకి మురుగు నీరు చేరకుండా ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసి నీటిని వదిలే ప్రణాళికను అమలు చేస్తున్నారు. మాదాపూర్ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీటిని 1000 ఎంఎం డయా పైపులైన్ ద్వారా మళ్లించే పనులు పురోగతిలో ఉన్నాయి. పైపులైన్ పూర్తి అయితే లేక్ పార్కులో సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్య తగ్గనుంది. రహేజా మైండ్ స్పేస్ ప్రాంతాల్లో భవన నిర్మాణం, ల్యాండ్ స్కేపింగ్ అవసరాలకు తప్పనిసరిగా శుద్ధి చేసిన రీసైకిల్ నీటినే వినియోగించాలని జలమండలి ఎండీ ఆదేశించారు. ఎస్టీపీ నుంచి ప్రత్యేక పైపులైన్ నిర్మించి ట్రీటెడ్ వాటర్ సరఫరా చేసే చర్యలు చేపడుతున్నారు. చెరువు భూగర్భ జలాల స్థాయి, హైడ్రాలజీ కాపాడేందుకు శాశ్వత ప్రణాళిక అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# హైదరాబాద్ కేబీఆర్ పార్క్‌లో డాగ్ అడాప్షన్ కార్యక్రమం

**-ప్రజాప్రతినిధుల ఆదర్శ దత్తత**
**-వీధి కుక్కల సంరక్షణపై అవగాహన**
**-జంతు ప్రేమకు నగర వాసుల స్పందన**
**-హాజరైన మంత్రులు**

హైదరాబాద్, ఫిబ్రవరి 14పల్లె వెలుగు
హైదరాబాద్‌లోని కేబీఆర్ నేషనల్ పార్క్‌లో శనివారం డాగ్ అడాప్షన్ కార్యక్రమం నిర్వహించారు. జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీధి కుక్కల సంరక్షణ, దత్తత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క హాజరయ్యారు.



మంత్రి సురేఖ చేతుల మీదుగా సీతక్క ఒక స్వదేశీ కుక్కపిల్లను దత్తత తీసుకున్నారు. ఎంపీ రేణుక చౌదరి కూడా ఒక కుక్కపిల్లను అడాప్ట్ చేసుకుని జంతు ప్రేమకు నిదర్శనంగా నిలిచారు. ప్రజాప్రతినిధులు స్వయంగా ముందుకు రావడం కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ కుక్కలు విశ్వాసానికి ప్రతీకలని పేర్కొన్నారు. అవి దాడి చేయడం సాధారణంగా ప్రేరేపణ వల్లేనని, సరైన సంరక్షణ, ప్రేమ, ఆహారం అందిస్తే అవి మన కుటుంబ సభ్యుల్లా మారతాయని చెప్పారు. వీధి కుక్కలను దూరం చేయడం కంటే దత్తత తీసుకుని సంరక్షించాలనే దృక్పథం సమాజంలో పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం దత్తత, సంరక్షణ ద్వారానే సాధ్యమని నిర్వాహకులు తెలిపారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ కనీసం ఒక జంతువును దత్తత తీసుకుని ప్రేమతో పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నగరంలో జంతు సంక్షేమంపై సానుకూల చర్చకు దారితీసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు –తలసాని ఆరోపణ

**డబ్బు, మద్యం ప్రవాహంపై విమర్శలు**
**పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన అంటున్న మాజీ మంత్రి**
**కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్న వ్యాఖ్య**

సిద్దిపేట, 14 ఫిబ్రవరి(పల్లె వెలుగు)
మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో డబ్బులు, మద్యం ఏరులై పారించారని, అధికారాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని ఆయన దుయ్యబట్టారు. దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన సాగిస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందని, అయితే బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి సత్తా చాటారని కొనియాడారు. రాజకీయాల్లో ప్రభుత్వాలు శాశ్వతం కావని, ప్రజలే శాశ్వతమని తలసాని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్ట్ కూడా నిర్మించలేదని విమర్శించారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి పురుషులకు చార్జీలు పెంచారని ఆరోపించారు.సరైన సంరక్షణ, ప్రేమ, ఆహారం అందిస్తే అవి మన కుటుంబ సభ్యుల్లా మారతాయని చెప్పారు. వీధి కుక్కలను దూరం చేయడం కంటే దత్తత తీసుకుని సంరక్షించాలనే దృక్పథం సమాజంలో పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం దత్తత, సంరక్షణ ద్వారానే సాధ్యమని



నిర్వాహకులు తెలిపారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ కనీసం ఒక జంతువును దత్తత తీసుకుని ప్రేమతో పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నగరంలో జంతు సంక్షేమంపై సానుకూల చర్చకు దారితీసింది. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఆయన పేర్కొన్నారు. నీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించారని, రైతులకు పంట సాయం అందించారని గుర్తుచేశారు. తాను టీడీపీ హయాంలో ఉన్నప్పుడు ఐదు గంటలకంటే ఎక్కువ విద్యుత్ రాకపోయేదని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో దెబ్బతిందని, కేసీఆర్ కాలంలో భూముల ధరలు పెరిగాయని పేర్కొన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో హరీష్ రావు పాత్ర కీలకమని ప్రశంసించారు.

# కామ్రేడ్ నల్లమల కమలాదేవి కన్నుమూత

**సీపీఐ అగ్రనేత గిరిప్రసాద్ సతీమణి మృతి**
**జూబ్లీహిల్స్‌లో భౌతిక కాయానికి నివాళులు**
**మహాప్రస్థానంలో సాయంత్రం అంత్యక్రియలు**
**కూనంనేని సంతాపం**

హైదరాబాద్, 14 ఫిబ్రవరి
సీపీఐ అగ్రనాయకులు కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. ఆమె మరణంతో వామపక్ష వర్గాల్లో విషాదం నెలకొంది. నల్లమల కమలాదేవి భౌతిక కాయాన్ని ఇవాళ సాయంత్రం 4 గంటల వరకు జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో సందర్శనార్థం ఉంచనున్నారు. బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు నివాళులు అర్పించనున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. ఆమె తన భర్త గిరిప్రసాద్ పోరాటంలో అనునిత్యం భాగస్వామ్యమై ఆయనకు అండగా నిలిచారని గుర్తుచేశారు. కుటుంబ సభ్యులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. వామపక్ష ఉద్యమాలకు మౌనంగా తోడ్పాటునందించిన వ్యక్తిగా కమలాదేవిని పలువురు స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ఆకాంక్షించారు.



# శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

సిద్దిపేట, 14 ఫిబ్రవరి
మున్సిపల్ విజయానంతరం మొక్కులు తీర్చుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ప్రార్థనలు. మంచి వర్షాలు, ఆయురారోగ్యాల కోసం దేవిని వేడుకోలు



సిద్దిపేటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేయడం ప్రజా పాలనకు లభించిన ఆశీర్వాదమని మంత్రి పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ దేవిని నమస్కరించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు పుష్కలంగా పండాలని దేవిని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా సాగాలని ప్రార్థించారు. ఆలయ దర్శనం అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రాభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి ఊతం

పల్లె వెలుగు
కూటమి ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసింది. గతేడాది బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి రూ.8.159 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది 9,190 కోట్లు కేటాయించింది.



దీంతో గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 12.6 శాతం నిధులు పెంచింది. దీంతో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చూపిన శ్రద్ధ స్పష్టమవుతోంది. గతంలో వైసీపీ పాలనలో గిరిజన సంక్షేమ శాఖకు రూ.6 వేల కోట్లు వరకు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ, వాటిని గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం వ్యయం చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే ఇతర పథకాలకు మళ్లించడంతో వైసీపీ ఐదేళ్ల పాలనలో గిరిజనాభివృద్ధికి బాటలు పడలేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కానీ అందుకు భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని ప్రజలకు రవాణా సదుపాయాలు అందుబాటులోకి రావాలని, డోలి కష్టాలు తీరాలని భావించి పంచాయతీరాజ్ శాఖ ద్వారా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. విద్య, వైద్య రంగాల్లోనూ, గిరిజన ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజన సంక్షేమ శాఖకు రూ.9,190 కోట్లు కేటాయించడం విశేషం.

పల్లె వెలుగు
ఆదివారం 15-02-2026

# రిటైర్డ్ ఉద్యోగుల ఫ్లెక్సీ నిరసన

**14 ఫిబ్రవరి(పల్లె వెలుగు)**




ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రెండేండ్ల పాలనలో ఆ పార్టీయే మర్చిపోయినట్లుంది. తమకు రుణ మాఫీ కాలేదని మొత్తుకున్న రైతులు ఆశలు వదులుకొని మిన్నకున్నారు. ఆసరా పింఛన్ల పెంపు, కల్యాణలక్ష్మిలో తులం బంగారం ఉత్త ముచ్చటే అయిందని అర్హులు అర్థం చేసుకున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రెండేండ్ల పాలనలో ఆ పార్టీయే మర్చిపోయినట్లుంది. తమకు రుణ మాఫీ కాలేదని మొత్తుకున్న రైతులు ఆశలు వదులుకొని మిన్నకున్నారు. ఆసరా పింఛన్ల పెంపు, కల్యాణలక్ష్మిలో తులం బంగారం ఉత్త ముచ్చటే అయిందని అర్హులు అర్థం చేసుకున్నారు. ఇలా చెప్పుకోవాలంటే.. ఇప్పుడు కాంగ్రెస్ హామీల ఏమార్పు ఓ వొడవని ముచ్చట. అభివృద్ధిలో అమెరికాతో పోటీ పడుతున్నానంటూ.. కాని పనులతో గాలిమేడలు కడుతున్న రేవంత్‌రెడ్డి.. ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారు. అయితే ఆ హామీల అమలులో జరుగుతున్న విపరీతమైన జాప్యానికి కడుపుమండిన జనం.. కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. ఇటీవల నిరసనల దగడు పరాకాష్టకు చేరిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. రేవంత్ సర్కార్, కాంగ్రెస్ తల దించుకునేలా నడిబజారులో ఒక వింతైన ఫ్లెక్సీ వెలిసింది. రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా పేరిట ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సందర్భంగా దీనిని కరీంనగర్‌లోని ఓ ఇంటి గేటుకు ప్రదర్శించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ఈ ఇల్లు 2024లో రిటైరైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిది. 23 నెలలు గడిచినా మాకు పెన్షన్ బకాయిలు ప్రభుత్వం ఇవ్వలేదు. బకాయిలు రాక మానసిక వేదనతో రాష్ట్రంలో 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయినా ప్రభుత్వంలో చలనం లేదు. అందుకే.. కాంగ్రెస్ వారికి ఓటు అడిగే హక్కు లేదు. దయచేసి అర్థం చేసుకోగలరు.' అని ఫ్లెక్సీపై ఉన్నది. ఎవరు చదివినా మనస్తాపం చెందే వాక్యాలివి. కరీంనగర్‌లోని ప్రధాన వీధిలో ఉన్న ఒక ఇంటి గేటుకు పెద్ద సైజులో పెట్టిన ఈ ఫ్లెక్సీ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిలువుటద్దం. తమ సంఘం తరపున ప్రదర్శించిన ఈ నిరసనపై ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ప్రతిస్పందన ఏమిటి? ఈ ఫ్లెక్సీ ఏర్పాటు విషయాన్ని పార్టీ అధిష్ఠానం వద్దకు తీసుకెళ్లారా? ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు అని బాహాటంగా అన్న విషయంపై మౌనంగానే ఉన్నదంటే ఆ పార్టీ తమ వైఫల్యాన్ని ఒప్పుకున్నట్టే కదా! ఒకవేళ ఈ ప్రదర్శనను రిటైర్డ్ ఉద్యోగుల వేదనగా ప్రభుత్వ వర్గాలు అర్థం చేసుకుంటే వెంటనే తీసుకొనే చర్యలేమిటి? తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఆరంభం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల దౌర్భాగ్యానికి నిదర్శనంగా, ఆగ్రహ సూచికగా నిలిచిన ఈ ఫ్లెక్సీ నుంచి ప్రభుత్వం ఎంతో ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది. రెండేండ్లుగా రిటైర్డ్ ఉద్యోగుల కష్టాలు వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శనలతో ప్రజల వరకు వస్తున్నాయి. ముదివయసులో వందలమంది వీధుల్లోకి వచ్చి, తమకు ప్రభుత్వం నుంచి రావలసిన కోట్లాది రూపాయల బకాయిల గురించి ఏకరువు పెడుతున్నారు. విశ్రాంత ఉద్యోగులుగా ఇంటిపట్టున ఉండి, కాలం గడపవలసివారు నిరాహార దీక్షలు, ధర్నాలు, ఆందోళనలు చేపట్టినా రేవంత్‌రెడ్డి మనసు కరగడంలేదు. రాష్ట్రంలో రాజకీయ విపక్షాలు ఎన్ని ఉన్నా ప్రణాళికాబద్ధమైన ఆందోళనా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచడం లేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఈ మధ్య ముఖ్యమంత్రికి లేఖ రాసినట్టు పత్రికల్లో వచ్చింది. వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వకపోతే హైదరాబాద్ నడిమధ్యన దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ మాటపై ఆ నేత ఎంతవరకు నిలబడతారో చూడాలి. 2024 మార్చి నుంచి నేటివరకు సుమారు 13 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించలేదు. వీరికి దాదాపు రూ.12 వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడింది. ప్రతి నెల కొత్తగా మరో 8 వందల మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. ఈ ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు ప్రభుత్వం పదవీ విరమణ వయసును 63 ఏండ్లకు పెంచే యోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. ఉద్యోగాల కోసం వేచిచూస్తున్న యువత నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర తుందన్న భయంతో ఈ ఆలోచన బయట పెట్టడం లేదని సమాచారం. రాష్ట్రంలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ తప్ప మిగతా సొమ్మేదీ వారి ఖాతాలో జమ కావడం లేదని ఆవేదన వ్యక్తమవుతున్నది. డీఏ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇలా లక్షల రూపాయల చెల్లింపులు నిలిచిపోయాయి. ఒక ఫ్లెక్సీతో కండ్లు తెరవని ప్రభుత్వానికి బుద్ధివచ్చేలా ప్రతి విశ్రాంత ఉద్యోగి ఇంటి ముందు ఇలాంటి నిరసన కనబడాలి.ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు అని బాహాటంగా అన్న విషయంపై మౌనంగానే ఉన్నదంటే ఆ పార్టీ తమ వైఫల్యాన్ని ఒప్పుకున్నట్టే కదా! ఒకవేళ ఈ ప్రదర్శనను రిటైర్డ్ ఉద్యోగుల వేదనగా ప్రభుత్వ వర్గాలు అర్థం చేసుకుంటే వెంటనే తీసుకొనే చర్యలేమిటి? తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఆరంభం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల దౌర్భాగ్యానికి నిదర్శనంగా, ఆగ్రహ సూచికగా నిలిచిన ఈ ఫ్లెక్సీ నుంచి ప్రభుత్వం ఎంతో ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది. రెండేండ్లుగా రిటైర్డ్ ఉద్యోగుల కష్టాలు వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శనలతో ప్రజల వరకు వస్తున్నాయి. ముదివయసులో వందలమంది వీధుల్లోకి వచ్చి, తమకు ప్రభుత్వం నుంచి రావలసిన కోట్లాది రూపాయల బకాయిల గురించి ఏకరువు పెడుతున్నారు. విశ్రాంత ఉద్యోగులుగా ఇంటిపట్టున ఉండి, కాలం గడపవలసివారు నిరాహార దీక్షలు, ధర్నాలు, ఆందోళనలు చేపట్టినా రేవంత్‌రెడ్డి మనసు కరగడంలేదు. రాష్ట్రంలో రాజకీయ విపక్షాలు ఎన్ని ఉన్నా ప్రణాళికాబద్ధమైన ఆందోళనా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచడం లేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఈ మధ్య ముఖ్యమంత్రికి లేఖ రాసినట్టు పత్రికల్లో వచ్చింది. వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వకపోతే హైదరాబాద్ నడిమధ్యన దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు. రిటైర్డ్ ఉద్యోగులే కాకుండా ప్రభుత్వం బూటకపు హామీలతో నష్టపోయినవారు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారు. వారంతా కూడా ఇలాంటి నిరసనలో భాగం కావలసిన అవసరం వచ్చింది.కాలం గడపవలసివారు నిరాహార దీక్షలు, ధర్నాలు, ఆందోళనలు చేపట్టినా రేవంత్‌రెడ్డి మనసు కరగడంలేదు. రాష్ట్రంలో రాజకీయ విపక్షాలు ఎన్ని ఉన్నా ప్రణాళికాబద్ధమైన ఆందోళనా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచడం లేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఈ మధ్య ముఖ్యమంత్రికి లేఖ రాసినట్టు పత్రికల్లో వచ్చింది. వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వకపోతే హైదరాబాద్ నడిమధ్యన దీక్ష చేస్తానని ఆయన హెచ్చరించారు.

# రేవంత్ ప్రభుత్వంపై ధర్మపురి అరవింద్ విమర్శలు

-బండి సంజయ్‌ను వారియర్‌గా అభివర్ణించిన ఎంపీ
-కార్పొరేటర్ల ఎత్తుకెళ్లింపులపై హెచ్చరిక
-నిజామాబాద్ ఫలితాల్లో బీజేపీ ఆధిక్యం అని వ్యాఖ్య

**నిజామాబాద్, 14 ఫిబ్రవరి(పల్లె వెలుగు)**

నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఎంపీ ధర్మపురి అరవింద్ రాష్ట్ర రాజకీయాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ ఒక వారియర్ అని, ఆయన అర్జునుడి పాత్రకు సరిపోతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలమైన ప్రభుత్వం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలమైన స్థాయిలో లేరని అన్నారు. మున్సిపల్ వార్డు సభ్యులు, కార్పొరేటర్లను బలవంతంగా ఎత్తుకెళ్తే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ఇప్పటికే ఛీకొడుతున్నారని, కార్పొరేటర్లను ఎత్తుకెళ్లే ప్రయత్నాలు చేస్తే మరింత ప్రతికూలత ఎదురవుతుందని వ్యాఖ్యానించారు. నిజామాబాద్ కార్పొరేషన్ ఫలితాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే ఎక్కువ స్థానాలు బీజేపీ గెలుచుకుందని తెలిపారు. తన పార్లమెంట్ పరిధిలో కూడా బీఆర్ఎస్ కంటే ఎక్కువ సీట్లు సాధించామని వెల్లడించారు. కాంగ్రెస్ లౌకిక వాద పార్టీ కాదని, ఓ బ్రోకర్ పార్టీగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం పోలీసు శాఖను దుర్వినియోగం చేస్తోందని అరవింద్ ఆరోపించారు. తమ పార్టీ అభ్యర్థులను పోలింగ్ బూత్‌ల నుంచి పంపించారని, వారిపై కేసు పెట్టాలని తాను భావించగా పోలీసులే తనపై కేసు నమోదు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పోలీసులు సూచించారనే ఆరోపణలు కూడా చేశారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఎత్తుకెళ్లేందుకు కాంగ్రెస్‌కు పోలీసులు సహకరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను



తెలంగాణ ప్రజలు రాజకీయాలను భ్రష్టు పట్టించారనే కారణంతో ఓడించారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి అదే దారిలో నడుస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో హుందాతనం అవసరమని, ఎవరికి మద్దతు ఇవ్వాలనేది కార్పొరేటర్ల స్వేచ్ఛ అని అన్నారు. బలవంతపు రాజకీయాలు సరికాదని హెచ్చరించారు. కరీంనగర్‌లో బండి సంజయ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటిందని ప్రశంసించారు.

# అవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దండి

-సూర్యాపేట పట్టణాభివృద్ధికి అవిరళ కృషి చేస్తా
-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట ఫిబ్రవరి 14(పల్లె వెలుగు)**

సూర్యాపేట పురపాలక సంఘాన్నిఅవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవుపలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.నూతనంగా ఎన్నికయిన సూర్యాపేట పురపాలక సంఘం ప్రతినిధులు శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటివరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించ లేక పోయిందన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు మనమీద అపారమైన నమ్మకంతో గురుతర బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పని చేయాలని ఆయన ఉపదేశించారు.జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుండమన్నారు. అందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి



పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏ.ఐ.సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు లతో పాటు నూతనంగా ఎన్నికయిన కౌన్సిలర్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# చారిత్రక సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాలరాస్తారా?

**ఫిబ్రవరి 14(పల్లె వెలుగు)**

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు. హుసేన్‌సాగర్ కట్ట ఈ రెండు నగరాలను వేరుచేస్తున్నది. కవాడిగూడ ప్రాంతంలో రోడ్డుకు ఒకవైపు సికింద్రాబాద్ అయితే రెండవ వైపు హైదరాబాద్. ఈ రెండు నగరాలను వేరుచేసేది, కలిపేది ఒక రోడ్డే. కానీ రెండు ప్రాంతాల మధ్య చాలా తేడా ఉంటుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు. హుసేన్‌సాగర్ కట్ట ఈ రెండు నగరాలను వేరుచేస్తున్నది. కవాడిగూడ ప్రాంతంలో రోడ్డుకు ఒకవైపు సికింద్రాబాద్ అయితే రెండవ వైపు హైదరాబాద్. ఈ రెండు నగరాలను వేరుచేసేది, కలిపేది ఒక రోడ్డే. కానీ రెండు ప్రాంతాల మధ్య చాలా తేడా ఉంటుంది. సికింద్రాబాద్ ప్రశాంతమైన నది అయితే హైదరాబాద్ రణగొణ ధ్వనులతో హడావుడిగా ఉంటుంది. ఒకప్పుడు సికింద్రాబాద్‌ను లిటిల్ ఇంగ్లాండ్ అని పిలిచేవారు. సికింద్రాబాద్ నగరం 1806లో ఏర్పడింది. 2006లో పాలకులు సికింద్రాబాద్ 200 సంవత్సరాల ఉత్సవాలను నిర్వహించారు. సికింద్రాబాద్ ప్రత్యేకతను నిలబెడతామని అప్పుడు బోలెడు హామీలు ఇచ్చారు. ఏకంగా ఇప్పుడు సికింద్రాబాద్ అస్తిత్వాన్నే మాయం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్‌లుగా విభజిస్తున్నారు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభావాలు, చారిత్రక ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని ఈ విభజన జరిగి ఉంటే బాగుండేది. కానీ రాజకీయ గురువు మీద అభిమానం, ఒక ప్రాంతం పట్ల నిర్లక్ష్యం మాత్రమే కనిపిస్తున్నది. సైబరాబాద్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ కార్పొరేషన్‌లుగా మూడు కార్పొరేషన్‌లు చేస్తున్నారు. నిజాం ప్రభుత్వ హ యాంలోనే సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉంటే అప్పుడు మల్కాజ్‌గిరి ఒక గ్రామ పంచాయతీ. సాధారణంగా గ్రామ పంచాయతీని మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తారు. కానీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను పంచాయతీలో విలీనం చేయరు. కనీస పరిజ్ఞానం ఉన్నవారెవరూ ఇలా చేయరు. ఇప్పటికీ తలెత్తుకొని నిలబడి సమయాన్ని చూపిస్తున్నది. విక్టోరియా కాలంలో బ్రిటిష్ అధికారుల గౌరవార్థం 1897లో సికింద్రాబాద్ క్లాక్ టవర్ నిర్మించారు. దీని పక్కనే 1969 తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం నిర్మించారు. 1945లో బ్రిటిష్ కంటోన్మెంట్ ప్రాంతంలో స్థానిక పరిపాలన కోసం తొలిసారి సికింద్రాబాద్ మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు.



1950లో హైదరాబాద్ కార్పొరేషన్ యాక్ట్ కింద సికింద్రాబాద్ మున్సిపాలిటీని సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేశారు. అంటే ఒకవైపు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మరోవైపు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రెండు కార్పొరేషన్‌లు పనిచేసేవి. 1955లో సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రచురించిన సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సావనీర్ పీడీఎఫ్ కాపీ దొరికింది. దీనిలో సికింద్రాబాద్ చరిత్రతో పాటు సికింద్రాబాద్ కార్పొరేషన్ మరింతగా అభివృద్ధి చెందాలని సికింద్రాబాద్ ప్రాంతాన్ని, చరిత్రను కీర్తిస్తూ నిజాం (హైదరాబాద్ రాజ్ ప్రముఖ్) ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, అప్పటి మంత్రులు గోపాల్‌రావు ఎగ్బోటే, వినాయక్‌రావు, విద్యాలంకార్, కేవీ రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, డాక్టర్ జీఎస్ మేల్కొటే, నవాజ్ జంగ్ బహదూర్‌ల సందేశాలు ఉన్నాయి. అప్పటి మేయర్ రంగ పాండు. 1954-55లో ఎస్ఆర్ వెంకటేశం సికింద్రాబాద్ మేయర్‌గా ఉండేవారు. జూబ్లీ బస్ డిపో వద్ద ఒకవైపు రంగ పాండు విగ్రహాన్ని ఇటీవల పెద్దలు నిర్మించారు. ఆయన ఎవరో? ఆ విగ్రహం ఎందుకు నిర్మించారో ఈ తరం వారికి తెలియదు. వీళ్లందరూ తమ సందేశాల్లో సికింద్రాబాద్‌కు మరింత గుర్తింపు తేవడానికి జరపాల్సిన కృషి గురించి ప్రస్తావించారు. నిజాం కాలంలోనే సికింద్రాబాద్ నుంచి దక్కన్ క్రానికల్‌ను సికింద్రాబాద్ నుంచి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటికీ ఆ పత్రిక నిరంతరంగా వెలువడుతున్నది. 1960లో సికింద్రాబాద్ నుంచి తొలి తెలుగు దినపత్రిక ఆంధ్రభూమి వెలువడింది. సికింద్రాబాద్ అనేది ప్రముఖ వ్యాపార కేంద్రం. బట్టలు, బంగారు వ్యాపారం, విద్యాసంస్థలు, కంటోన్మెంట్ ఏరియాతో ప్రత్యేకత చాటుకుంటున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దేశంలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానంగా నిలుస్తున్నది. సికింద్రాబాద్‌తో పోలిస్తే మల్కాజ్‌గిరి పేరు ఏ విధంగా సరైనదో నిర్ణయం తీసుకున్న తుగ్లక్‌లకే తెలియాలి. స్థానిక శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని ఉద్యమం చేయగా.. అందుకు పోటీగా కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నేతలతో కంటోన్మెంట్ ప్రాంతాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ఉత్తుత్తి ఆందోళన చేయించింది. కంటోన్మెంట్ ప్రాంతంపై నిర్ణయం తీసుకోవలసింది కేంద్రం. సికింద్రాబాద్‌పై వారికి నిజంగా అభిమానం ఉంటే సికింద్రాబాద్ ప్రాంతం, కంటోన్మెంట్ ప్రాంతాన్ని కలిపి సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ఉద్యమించేవారు. దేశంలో కాంగ్రెస్ పార్టీనే క్రమంగా అంతర్ధానం అవుతున్నది. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో నే అధికారానికి పరిమితమైంది. కాంగ్రెస్ ఏమీ శాశ్వతం కాదు. మళ్లీ సికింద్రాబాద్ తలెత్తుకొని నిలుస్తుంది, తన అస్తిత్వాన్ని నిలుపుకుంటుంది. నాయకులు శాశ్వతం కాదు. ఓ ఏడాది గడిస్తే ఎవరి మాట ఎవరూ వినరు. మరో మూడేండ్లు గడిస్తే పెట్టె, బేడా సర్దుకోవాలి.స్థానిక శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని ఉద్యమం చేయగా..అందుకు పోటీగా కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నేతలతో కంటోన్మెంట్ ప్రాంతాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ఉత్తుత్తి ఆందోళన చేయించింది. కంటోన్మెంట్ ప్రాంతంపై నిర్ణయం తీసుకోవలసింది కేంద్రం. సికింద్రాబాద్‌పై వారికి నిజంగా అభిమానం ఉంటే సికింద్రాబాద్ ప్రాంతం, కంటోన్మెంట్ ప్రాంతాన్ని కలిపి సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ఉద్యమించేవారు.హైదరాబాద్ కార్పొరేషన్ యాక్ట్ కింద సికింద్రాబాద్ మున్సిపాలిటీని సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేశారు. అంటే ఒకవైపు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మరోవైపు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రెండు కార్పొరేషన్‌లు పనిచేసేవి. 1955లో సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రచురించిన సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సావనీర్ పీడీఎఫ్ కాపీ దొరికింది.అప్పటి మేయర్ రంగ పాండు. 1954-55లో ఎస్ఆర్ వెంకటేశం సికింద్రాబాద్ మేయర్‌గా ఉండేవారు. జూబ్లీ బస్ డిపో వద్ద ఒకవైపు రంగ పాండు విగ్రహాన్ని ఇటీవల పెద్దలు నిర్మించారు. ఆయన ఎవరో? ఆ విగ్రహం ఎందుకు నిర్మించారో ఈ తరం వారికి తెలియదు.ఆయా ప్రాంతాల విభజన జరిగి ఉంటే బాగుండేది.

# అక్రెడిటేషన్లకు సర్క్యులేషన్ లింకా! ఒకే స్కూల్లో

ఫిబ్రవరి 14. (పల్లె వెలుగు)

అక్రెడిటేషన్లకు సర్క్యులేషన్ లింకా! ఒకే తరగతి గదిలో, ఒకే బెంచ్ మీద కూర్చొని చదువుకొంటున్న విద్యార్థుల్లో కొందరికి 'స్టూడెంట్ ఐడీ కార్డులు' జారీ చేసి, పుస్తకాలు, పెన్నులు, బస్‌పాస్‌లు ఇచ్చి, మరికొందరికి అవేవీ ఇవ్వకపోతే.. దాన్ని ఏమంటాం? సింపుల్‌గా వివక్ష! ఒకే స్కూల్లో, ఒకే తరగతి గదిలో, ఒకే బెంచ్ మీద కూర్చొని చదువుకొంటున్న విద్యార్థుల్లో కొందరికి 'స్టూడెంట్ ఐడీ కార్డులు' జారీ చేసి, పుస్తకాలు, పెన్నులు, బస్‌పాస్‌లు ఇచ్చి, మరికొందరికి అవేవీ ఇవ్వకపోతే.. దాన్ని ఏమంటాం? సింపుల్‌గా వివక్ష! ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల కూడా అక్షరాలా ఇదే రకమైన వివక్ష ప్రదర్శిస్తున్నది. ఒకే ఆఫీసులో, ఒకే చోట, పక్కపక్కనే కూర్చొని ఒకేరకమైన విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల్లో కొందరికి మాత్రమే అక్రెడిటేషన్ కార్డులు ఇస్తామంటూ ఒక్కో మీడియా సంస్థకు ఒక్కో రకమైన కోటా నిర్ణయించింది. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు సుదీర్ఘ పోరాటం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మునుపెన్నడూ, మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా దాదాపు 23 వేల అక్రెడిటేషన్లు జారీ అయ్యాయి. అయితే, వీటి కాల పరిమితి ముగియడంతో జర్నలిస్టుల కథ మళ్లీ మొదటికి వచ్చింది. అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇస్తామని, 44 వేల కంటే ఎక్కువమందికి మంజూరు చేస్తామని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్తున్నప్పటికీ, అదే శాఖ కమిషనర్ జారీ చేస్తున్న జీవోలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉంటున్నాయి. తొలుత జారీ చేసిన జీవో-252, ఆ తర్వాత ఇచ్చిన సవరణ జీవో-103 ప్రకారం చిన్న, పెద్ద అనే తేడా లేకుండా దాదాపు అన్ని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో సగం మందికి కూడా అక్రెడిటేషన్ కార్డులు దక్కే అవకాశం కనిపించడం లేదు. అక్రెడిటేషన్ అనేది 'ఇతను జర్నలిస్టు' అని గుర్తిస్తూ ప్రభుత్వం జారీ చేసే ఒక ఐడెంటిటీ కార్డు. ఇందుకు కనీసం డిగ్రీ ఉత్తీర్ణత, ఐదేండ్ల సర్వీసును ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అక్రెడిటేషన్ కార్డు ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో, కేంద్ర ప్రభుత్వం రైల్వే చార్జీల్లో రాయితీలు ఇస్తుంటాయి. అయితే, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కరోనా సమయంలో రైల్వే చార్జీల్లో రాయితీలను ఎత్తివేసింది. వాటిని పునరుద్ధరించలేదు. ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవల నిమిత్తం అందజేస్తున్న ఈజేహెచ్‌ఎస్ హెల్త్ కార్డులను కూడా అక్రెడిటేషన్ ఆధారంగానే మంజూరు చేస్తున్నారు. అవి కూడా ప్రభుత్వ దవాఖానల్లో తప్ప ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పనిచేయడం లేదు. అక్రెడిటేషన్ ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాల మీద ప్రెస్ అని రాసుకోవాలని ఇటీవల సమాచార శాఖ మెమో జారీ చేసింది. ఒకవైపు, అక్రెడిటేషన్ కార్డులకు, జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు సంబంధం ఉండదని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, ఆచరణ అందుకు విరుద్ధంగా ఉంటున్నదనేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చింది. కానీ, నూతన అక్రెడిటేషన్ పాలసీ పేరిట గత డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో-252లో అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డుల పేరిట రెండు రకాల కార్డులు ఇస్తామంటూ జర్నలిస్టుల మధ్య విభజన రేఖ గీసింది. వివిధ మీడియా



సంస్థలకు ఇచ్చే కార్డుల సంఖ్య విషయంలోనూ అనేక పరిమితులు విధించింది. దీనిపై జర్నలిస్ట్ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో జీవో-252లో పేర్కొన్న 'మీడియా కార్డు' అనే పదాన్ని 'అక్రెడిటేషన్ కార్డు'గానే పరిగణిస్తూ సవరణ జీవో-103 పేరిట విడుదలైంది. అయితే, వివిధ మీడియా సంస్థలకు ఇవ్వజూపిన కార్డుల సంఖ్యపై పరిమితులు తొలగించలేదు. గతంలో మాదిరిగానే అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రధా న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోలేదు. ఈ జీవోల ప్రకారం.. పత్రికల సర్క్యులేషన్ ప్రాతిపదికగా వాటిని పలు క్యాటగిరీలుగా విభజించి, ప్రతి మీడియా సంస్థకూ పరిమిత సంఖ్యలోనే అక్రెడిటేషన్లు జారీ చేయనున్నారు. జనరల్ క్యాటగిరీలో (పత్రిక ప్రధాన ఆఫీసులో పనిచేసే స్టేట్ బ్యూరో, సెంట్రల్ డెస్క్, ఇతర స్పెషల్ డెస్క్‌లు, ఫొటోగ్రాఫర్లు, కలిపి) 2.5 లక్షలకు మించి సర్క్యులేషన్ ఉన్న పత్రికల నుంచి రిపోర్టర్లకు 12, డెస్క్ జర్నలిస్టులకు 12, ఫొటోగ్రాఫర్లకు రెండు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నారు. 75 వేల నుంచి 2.5 లక్షల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికల నుంచి రిపోర్టర్లకు 8, డెస్క్ జర్నలిస్టులకు 8, ఫొటో గ్రాఫర్‌కు ఒకటి ఇస్తారు. 25 వేల నుంచి 75 వేల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికల విషయంలో రిపోర్టర్లకు 6, డెస్క్ జర్నలిస్టులకు 6, ఫొటోగ్రాఫర్‌కు ఒకటి ఇవ్వనున్నారు. జిల్లాల్లో పనిచేసే డెస్క్ జర్నలిస్టులతోపాటు కార్టూనిస్టులకూ కోటా ఇవ్వలేదు. శాటిలైట్ చానల్స్‌కు సంబంధించి హైదరాబాద్ కేంద్రంలో పనిచేసే రిపోర్టర్లకు 8, డెస్క్ జర్నలిస్టులకు 8, కెమెరామెన్‌కు 8 కార్డుల చొప్పున ఇస్తారు. వాస్తవానికి ఆయా పత్రికలు, శాటిలైట్ చానల్స్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్ సంఖ్యతో పోల్చుకుంటే ఇవి సగం కూడా ఉండవు. మరి మిగిలినవారి పరిస్థితి ఏమిటి? ఈ విధానం ప్రకారం.. ఎన్నో ఏండ్లుగా వివిధ సంస్థల్లో జర్నలిస్టులుగా పనిచేస్తూ, ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డులు కలిగిన చాలామంది జర్నలిస్టులు కూడా తమ గుర్తింపు కార్డులను కోల్పోవాల్సి వస్తుంది. అక్రెడిటేషన్‌తోపాటు తమకు ఎంతో కొంత ఆర్థిక ఉపశమనం కలిగిస్తున్న బస్‌పాస్‌లు, హెల్త్‌కార్డులు కూడా కోల్పోక తప్పదన్న ఆందోళన జర్నలిస్టుల్లో వ్యక్తమవుతున్నది. నిజానికి, అడ్వర్టయిజ్‌మెంట్ల టారిఫ్‌కు ఉద్దేశించిన సర్క్యులేషన్ ప్రమాణాలను జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు వర్తింపజేయడం అర్థరహితం. ప్రభుత్వానికి ఎవరు సలహాలు ఇస్తున్నారో కానీ, వారికి ప్రస్తుత మీడియా రంగం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితుల గురించి కానీ, జర్నలిస్టుల సమస్యల మీద కానీ ఏమాత్రం అవగాహన ఉన్నట్టు లేదు. అసలు.. సర్క్యులేషన్‌కూ, అక్రెడిటేషన్ కార్డులకూ ముడిపెట్టడం ఏమిటి? జర్నలిస్టును జర్నలిస్టుగా గుర్తించడానికి పరిమితులు విధించడం ఏమిటి?

నిజానికి పత్రిక 'సర్క్యులేషన్' అనేది జర్నలిస్టులకు సంబంధించిన వ్యవహారం కాదు. 'సర్క్యులేషన్' పెంచడమనేది వారి డ్యూటీ కాదు. వార్తల సేకరణ, జర్నలిజం ప్రమాణాలకు అనుగుణంగా వాటిని తీర్చిదిద్దడం, అందరికీ అర్థమయ్యేలా వాటిని ప్రజెంట్ చేయడమే పత్రికలు, న్యూస్ చానళ్లలో వారి విధి. 'సర్క్యులేషన్' పెంచుకోవడం, తగ్గించుకోవడం అనేది పూర్తిగా యాజమాన్యాల ఆర్థిక స్తోమతకు సంబంధించిన వ్యవహారం. తమ సంస్థకు అందుబాటులో ఉన్న నిధులు, ఆదాయ, వ్యయాలు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యాలు నిర్ణయాలు తీసుకొంటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా సంస్థల నిర్వహణ పెనుభారంగా మారుతున్నది. ముఖ్యంగా కరోనా తర్వాత మీడియా రంగం స్వరూపంలో గణనీయమైన మార్పు వచ్చింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఒడిదొడుకులను ఎదుర్కొంటుండగా, డిజిటల్ మీడియా విస్తృతమవుతున్నది. మరోవైపు న్యూస్ ప్రింట్‌తోపాటు ఇతర ముద్రణా ఖర్చులు, రవాణా వ్యయాలు విపరీతంగా పెరగడం, అందుకు తగ్గట్టుగా యాడ్ రెవెన్యూ లేకపోవడంతో పత్రిక నిర్వహణ పెను సవాల్‌గా మారుతున్నది. ఈ నేపథ్యంలో డిమాండ్ ఉన్నప్పటికీ, సర్క్యులేషన్ పెంచుకునేందుకు పత్రికా యాజమాన్యాలు సాహసించలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నది. అయినప్పటికీ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని రావడంలోనూ, వివిధ ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కల్పించడంలోనూ, వివిధ రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై విశ్లేషణలు అందించడంలోనూ, రానున్న ఉపద్రవాలపై సమాజాన్ని జాగృతం చేయడంలోనూ పెద్ద, చిన్న అనే తేడా లేకుండా అన్నీ మీడియా సంస్థలు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. ఆయా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రదర్శిస్తున్న నిబద్ధత, వృత్తి పట్ల ఉన్న అంకితభావమే ఇందుకు కారణం. ఆయా కథనాలు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా కూడా వేగంగా షేర్ అవుతూ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తూ, సమాజాన్ని ప్రభావితం చేస్తున్నాయి. విధాన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పాలకులు ఈ విషయాన్ని విస్మరించకూడదు. ప్రభుత్వం ఎటువంటి భేషజాలకు పోకుండా అక్రెడిటేషన్ విధానాన్ని మరోసారి పునఃసమీక్షించుకోవాలి. ఎవరు ఏ సంస్థలో పనిచేస్తున్నారనే అంశాన్ని కాకుండా వృత్తి నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిగణనలోకి తీసుకొని సహేతుకమైన విధానం రూపొందించాలి. జర్నలిజంలో ఉన్న అనుభవం, నిర్దేశిత విద్యార్హతలను మాత్రమే పరిగణనలోకి తీసుకొని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ జారీ చేస్తేనే అది సమన్యాయం అనిపించుకుంటుంది. అంతే తప్ప జర్నలిస్టులకు సంబంధం లేని అంశాలను నిబంధనల్లో రూపొందించి, అక్రెడిటేషన్ కార్డుల సంఖ్యను కుదించడమంటే 'మీడియా స్వేచ్ఛ' మీద పరోక్షంగా సెన్సార్ విధించడమే అవుతుంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని రావడంలోనూ, వివిధ ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కల్పించడంలోనూ, వివిధ రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై విశ్లేషణలు అందించడంలోనూ, రానున్న ఉపద్రవాలపై సమాజాన్ని జాగృతం చేయడంలోనూ పెద్ద, చిన్న అనే తేడా లేకుండా అన్నీ మీడియా సంస్థలు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. ఆయా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రదర్శిస్తున్న నిబద్ధత, వృత్తి పట్ల ఉన్న అంకితభావమే ఇందుకు కారణం.

# మహానగరం మూడు ముక్కలు చార్ సౌ సాల్ షహర్

ఫిబ్రవరి 14. (పల్లె వెలుగు)




నేడు ఓ విశాలమైన నగరంగా విరాజిల్లుతున్నది. శాంతి భద్రతలతో, అద్వితీయమైన ఆర్థికవృద్ధితో అవకాశాల అడ్డాగా నగరం పెట్టుబడులను ఆకర్షిస్తున్నది. ప్రపంచంలోని మహానగరాలకు ఏమాత్రం తీసిపోకుండా విశ్వనగర స్థాయి అందుకునేందుకు అంగలు వేస్తున్నది. చార్ సౌ సాల్ షహర్ నేడు ఓ విశాలమైన నగరంగా విరాజిల్లుతున్నది. శాంతి భద్రతలతో, అద్వితీయమైన ఆర్థికవృద్ధితో అవకాశాల అడ్డాగా నగరం పెట్టుబడులను ఆకర్షిస్తున్నది. ప్రపంచంలోని మహానగరాలకు ఏమాత్రం తీసిపోకుండా విశ్వనగర స్థాయి అందుకునేందుకు అంగలు వేస్తున్నది. రెండేండ్ల పాలనలో రాష్ట్రాన్ని పెరికి పోగులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నగర వైభవానికి కత్తెర వేసేందుకు నడుం బిగించింది. మూడు ముక్కలు చేసి మూలకు తోయాలని భరితెగించింది. 'పెండ్లి చేయడం చేతకాదు గానీ చెడగొట్టడమంటే అదెంతసేపు' అన్నట్టుగా ఉన్నది కాంగ్రెస్ సర్కారు వైఖరి. కొత్తది ఏదీ కట్టలేము కానీ ముక్కలు చేయడం చిటికెలో పని అన్నట్టుగా ధ్వంసరచనకు ఒడిగడుతున్నది. ఏమి సాధిస్తారో ప్రజలకు వివరించకుండానే కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు కార్పొరేషన్లుగా మూడు తెరుగులు చేస్తున్నది కాంగ్రెస్ సర్కారు. శివారు మున్సిపాలిటీలను విలీనం చేసి హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా, దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ వ్యవస్థగా తీర్చిదిద్దుతామని బీరాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి అంతలా అటకెక్కించి అసలుకే ఎసరు తెచ్చారు. ఇది విశ్వనగరం ఆకాంక్షలకు గొడ్డలిపెట్టని చెప్పక తప్పదు. వలస పాలనలో ఎంతటి నిర్లక్ష్యానికి గురైన రాజధాని నగరం అభివృద్ధిపై స్వరాష్ట్ర సాధన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా సర్కారు పగ్గాలు చేపట్టిన కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. నగరాభివృద్ధిని దార్శనికతతో పరుగులు తీయించి ప్రపంచ స్థాయి మౌలిక వసతులను కల్పించారు. మెగా ప్రాజెక్టులతో ఆగమేఘాల మీద ప్రగతిని పరుగులు పెట్టించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ సరఫరా సమస్య లేకుండా చేశారు. కృష్ణా, గోదావరి జలాలతో నగరం నీటిగోసను తీర్చి, జీహెచ్‌ఎంసీ పరిధిలోని నివాస గృహాలకు ఉచిత సరఫరా చేపట్టి దాహార్తి అనేది దరిజేరకుండా కట్టుదిట్టం చేశారు. అన్నపూర్ణ క్యాంటీన్ల ఏర్పాటు చేసి తక్కువ ధరకే కడుపు నిండా భోజనం సమకూర్చారు. దేశంలో మొదటిసారిగా విపత్తు సహాయక దళం (డీఆర్‌ఎఫ్) ఏర్పాటు చేసి కష్టకాలంలో ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆకాశహర్మ్యాలు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కైవాక్‌లతో హైదరాబాద్ బ్రాండ్ వాల్యూ పెంచి రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆకాశమే హద్దు అన్నట్టుగా ప్రోత్సహించారు. పదమూడేకే పరిమితమైన నగరాభివృద్ధిని తూర్పు దిశకూ మళ్లించారు. పారిశ్రామిక విస్తరణకు పటిష్టమైన శాంతిభద్రతల వ్యవస్థ అవసరం.

# చరితార్థుడు కమల మనోహర్‌రావు

కమలమనోహర్‌రావు (ఫిబ్రవరి 17న వర్ధంతి)





ఫిబ్రవరి 14. (పల్లె వెలుగు)

గిరిజన భూసంస్కరణలు, పరిపాలన వ్యవస్థలపై వరంగల్ జిల్లాకు చెందిన దివంగత పొట్లపల్లి కమల మనోహర్‌రావు సహా బృందం నివేదికపై ప్రపంచ ప్రఖ్యాత మానవ శాస్త్రవేత్త, లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఏషియన్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌లో ప్రొఫెసర్ హైమెండార్ఫ్ రాసిన చారిత్రక అభినందన లేఖ ఒకటి వెలుగులోకి వచ్చింది. గిరిజన భూసంస్కరణలు, పరిపాలన వ్యవస్థలపై వరంగల్ జిల్లాకు చెందిన దివంగత పొట్లపల్లి కమల మనోహర్‌రావు సహా బృందం నివేదికపై ప్రపంచ ప్రఖ్యాత మానవ శాస్త్రవేత్త, లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఏషియన్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌లో ప్రొఫెసర్ హైమెండార్ఫ్ రాసిన చారిత్రక అభినందన లేఖ ఒకటి వెలుగులోకి వచ్చింది. గిరిజన సమాజంపై లోతైన అధ్యయనం కోసం 1985 డిసెంబర్ 11న ఆయన హైదరాబాద్ వచ్చినప్పుడు కమల మనోహర్‌రావు ఒక నివేదికను హైమెండార్ఫ్‌కు సమర్పించారు. కమల మనోహర్‌రావు ఆదివాసీ సమాజానికి చేసిన సేవలపై ఒక విశ్లేషణ. 'కమల మనోహరరావు మాకు ఒక అధికారి కాదు. మాకు దేవుడు. చదువు విలువను చెప్పి మాకు కొత్త జీవితాలను ప్రసాదించారు. ఆయన వల్లనే ఈ రోజు మా గోండు కమ్యూనిటీ నుంచి టీచర్లు, డాక్టర్లు, అధికారులుగా ఎదిగాం' అని అన్నారు ఆదిలాబాద్‌కు చెందిన రిటైర్డ్ ఎమ్మార్వో కోవ మనోహర్. 'కమల మనోహర్‌రావు పాలసీలు కాగితాలకే పరిమితం కాలేదు. అవి గిరిజనుల జీవితాల్లోకి వెళ్లాయి. తెలంగాణలో కొన్ని వందల ఎకరాల భూమి పట్టాలు మూలవాసులకు చెందటంలో ఆయన చేసిన కృషి అపూర్వం. ఆయన గిరిజన సంక్షేమాన్ని దయగా కాదుడ హక్కుగా చూశారు. అదే ఆయనను చరిత్రలో నిలబెట్టింది' అని అంటారు ప్రముఖ ఆంత్రోపాలజిస్ట్ వీఎస్‌వీకే శాస్త్రి. 'భూమి కాగితంపై ఉండొచ్చుడ కానీ గిరిజనుడి జీవితంలో అదొక ఆత్మగౌరవం' అనే మాటలు నమ్మి పనిచేసిన వ్యక్తి కమల మనోహర్‌రావు. ఇప్పటికీ వేలాది గిరిజన కుటుంబాల జీవితాల్లో ఆయన జీవిస్తూనే ఉన్నారు. చాలామంది చరిత్రను చదువుతారు. కొంతమంది చరిత్రను రాస్తారు. కానీ అరుదుగా ఒక మనోహర్‌రావు వేలాది గిరిజన కుటుంబాల భవిష్యత్తునే మలిచారు. ఇది ఒక ప్రభుత్వ ఉద్యోగి కథ కాదు. ఇది అడవుల్లో జీవించిన సమూహాలకు ఆత్మవిశ్వాసం ఇచ్చిన కథ. భూమి లేని చేతులకు పట్టా ఇచ్చిన పోరాటం. చదువు ముఖం చూడని పిల్లలకు వెలుగు చూపించిన జీవన ప్రయాణం ఆయనది. 'మా గూడెల్లోకి వచ్చి, మాతో నేల మీదే కూర్చొని మాట్లాడేవాడు. మా మధ్య ఐక్యత పెంచాడు. మా పిల్లలకు చదువు చెప్పించాడు. అలాంటి పిల్లల్లో నేను ఒకడిని. టీచర్‌గా పనిచేసి, ఈ రోజు గోండు గిరిజనులకు నాయకుడిగా మారాను. ఆయన మా మనసులు తెరిచాడు. అందుకే ఆయన మాకు అధికారి కాదుడ మా మనిషి' ఆసిఫాబాద్‌లో మాతో మాట్లాడుతూ గోండు గిరిజన నాయకుడు సిడం అర్జు గుర్తుచేసుకుంటారు. ఎవరీ కమల మనోహరరావు? తెలంగాణలోని జనగామ జిల్లా, అశ్వారావుపల్లి గ్రామంలో 1919 డిసెంబర్ 20న జన్మించిన కమల మనోహర్‌రావు, గ్రామీణ జీవితాన్ని దగ్గరగా చూశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆంత్రోపాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. గిరిజనులు వెనుకబడి ఉండడానికి కారణం ఏమిటి? అనే ప్రశ్న విద్యార్థి దశలోనే ఆయనను వెంటాడింది. ఆ ప్రశ్నే ఆయన జీవిత దిశను మార్చింది. నిజాం ప్రభుత్వ సామాజిక సంక్షేమ శాఖలో చేరిన తర్వాత గిరిజన సంక్షేమం అనేక శాఖల మధ్య చీలిపోయి ఉన్నదని గ్రహించారు. ఒకరి సమస్యకు పది కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు? అనే ప్రశ్నతోనే 'సింగిల్ విండో పరిపాలన' ఆలోచన పుట్టింది. ఎన్నో చర్చలుడ ఎన్నో అడ్డంకులు దాటిన తర్వాత చివరికి 1966లో గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటైంది. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి చొరవతో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ తొలి డైరెక్టర్‌గా కమల మనోహర్‌రావు బాధ్యతలు చేపట్టారు. ఆదిలాబాద్ నుంచి అరకు వరకు కమల మనోహర్‌రావు డైరెక్టర్ అయిన తర్వాత ఆయన కార్యాలయానికే పరిమితం కాలేదు. గిరిజన గూడెల్లోకి వెళ్లారు. గోండు, కొలాం, కొండరెడ్డి, లంబాడీ, కోయ తెగల ప్రజల మధ్య నడిచారు. భూమి హక్కులు లేక తరతరాలుగా అడవుల్లో జీవిస్తున్న వారికి పట్టాలు ఇప్పించారు. పాఠశాలలు, హాస్టళ్లు నిర్మించారు. 'భూమి ఇచ్చారుడ బతుకు ఇచ్చారు' 'ఆయన మాకు భూమి ఇచ్చిన రోజు మా ఇంట్లో దీపం వెలిగింది. భూమి అంటే బతుకు అని ఆయన మాకు చెప్పాడు. వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నర్సంపేట, ములుగులో నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు 40,000 ఎకరాల భూమిని కేటాయించి, గృహ నివాస కాలనీలు, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు' అన్నారు అశ్వారావుపల్లి మాజీ సర్పంచ్ రాంచందర్. హైమెండార్ఫ్ ప్రశంసడ అంతర్జాతీయ గుర్తింపు. లండన్ యూనివర్సిటీకి చెందిన ప్రఖ్యాత ఆంత్రోపాలజిస్ట్ డాక్టర్ క్రిస్టోఫ్ వాన్ ఫ్యూరర్-హైమెండార్ఫ్, కమల మనోహర్‌రావు సేవలను ప్రత్యేక లేఖల ద్వారా ప్రశంసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆంత్రోపాలజీ విభాగం స్థాపించిన హైమెండార్ఫ్ వద్ద కమల మనోహర్‌రావు విద్యార్థి. ఆ బంధమే ఆయనకు భారత గిరిజన అధ్యయనానికి శాశ్వత గుర్తింపు తెచ్చింది. రిటైర్మెంట్ తర్వాత కూడా ఆగని ప్రయాణం. కమల మనోహర్‌రావు 1975లో ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా ఆయన ఆలోచనలు అంతటితో ఆగలేదు. గిరిజనుల జీవన విధానంపై ఆయన రాసిన పుస్తకాలు, పరిశోధనలు ఈనాటికీ ఎంతోమందికి మార్గదర్శకాలుగా నిలిచాయి. 1968లో మాడగడ గిరిజన పల్లెపై చేసిన కేస్ స్టడీ ఆంధ్రప్రదేశ్‌లోని అరకు ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారడానికి పునాది వేసింది. ఆయన 1995 ఫిబ్రవరి 17న పరమపదించారు. పొట్లపల్లి కమల మనోహర్‌రావు ప్రభుత్వంలోని ఒక అధికారి మాత్రమే కాదు. ఆయన ఆదివాసీల గుండెల్లో నిలిచిపోయిన విశ్వాసం. ఆయన కృషితో వేలాదిమంది గిరిజన పిల్లలు చదువుకొని, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నారు. 'కమల మనోహర్‌రావు పాలసీలు కాగితాలకే పరిమితం కాలేదు. అవి గిరిజనుల జీవితాల్లోకి వెళ్లాయి. తెలంగాణలో కొన్ని వందల ఎకరాల భూమి పట్టాలు మూలవాసులకు చెందటంలో ఆయన చేసిన కృషి అపూర్వం.

## తెలుగు మాట్లాడని రెండు తెలంగాణ సినిమాలు





ఫిబ్రవరి 14.(పల్లె వెలుగు)

అవి రెండూ స్వచ్ఛమైన తెలంగాణ సినిమాలు. తెలంగాణపై ఏమాత్రం ప్రేమ ఉన్నవారైనా ఆ రెండు సినిమాలు చూసితీరాల్సిందే. ఈ రెండు చిత్రాలు తెలుగు సినిమా చరిత్రలో నమోదు కాకున్నా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అవే..అంకుర్, నిశాంత్. తెలంగాణలో భూస్వామ్యం రాజ్యమేలుతున్న కాలం నేపథ్యంగా తీసిన ఈ సినిమాలివి. అణగారిన వర్గాలపై దాష్టీకాలు, అరాచకాలపై తిరుగుబాట్లను ఇవి కండ్లకు కట్టాయి. తెలంగాణ చరిత్రపుటల్లో ఈ రెండు సినిమాల స్థానం ప్రత్యేకం.తెలుగు సినిమాలు చూడండి ఈ రెండు సినిమాలూ ఇరవయ్యో శతాబ్దం డబ్బు దశకం మొదట్లో తీశారు. మన హైదరాబాద్ టాకీసుల్ల విడుదల అయ్యి, వంద రోజులు ఆడినయ్! రెండూ తెలంగాణ చరిత్రను ఆధారం చేసుకున్నవే! 1974లో వచ్చింది మొదటి సినిమా. మరుసటి సాలు మరోటి. చరిత్రలో జరిగిన దుర్మార్గపు కాలాల గురించిన కథలు ఎందుకు చెప్పుకోవాలే? మళ్ల అవి పునరావృతం కాకూడదనే కదా! ఆ కాలాన కాలరాయబడ్డ బతుకులు మళ్ల చిగురిస్తే కాపాడాల్సిన ఇంగితం చెబుతయి ఆ కథలు. హైదరాబాద్ చరిత్ర మీద ఇసువంతైన ప్రేమ ఉంటే ఈ సినిమాలు చూడాల్సిందే. తెలుగు సినిమా చరిత్రల నమోదు కాని తెలుగు కథలు ఈ రెండు సినిమాలు (సినిమా గూడంగ ఒక సాహిత్య రచననే అననీకి ఒక రుజువు ఈ సినిమాలు). మొదటి సినిమా పేరు అంకుర్ (1974). ఈ సినిమాల ఆర్టిస్టులంత కొత్తోండ్లే. కథ మాత్రం 1946ది. ఆ దరిదాపులది అనుకుందామ్. ఈ సినిమా తర్వాత ఆయన తీసిన రెండవ సినిమా భూస్వామ్యం మీద తెలంగాణ రైతుల తిరుగుబాటు నేపథ్యం. తెలంగాణల భూస్వామ్యం రాజ్యం ఏలుతున్నది. లక్ష్మి ఓ రైతు భార్య. తక్కువ కులం. అంతే నమోదైన సత్యం. ఆమె మొగుడు కిష్టయ్య మూగ, చెవిటి. లక్ష్మి కోరికల్లా తన కడుపున ఓ కాయ కాయాలనే! ఆ అంగవైల్యం సింబాలిక్ అనిపిస్తది. ఆ మొగుడికి సంపాదన లేదు. తాగుబోతు. (మిగిలినవి అన్నీ ఉన్నయ్!). సూర్య దొర కొడుకు. అప్పుడే హైద్రాబాద్‌ల చదువు పూర్తి చేసుకుని ఊరొచ్చిండు. సూర్యకి సమర్తాడని ఒక భార్య. కాపురానికి ఇప్పుడే అప్పుడే రాదు. వోని భాగం భూమి వాడికుందీ. చేసుకుంటున్నడు. లక్ష్మి, కిష్టయ్య ఆ చిన్న దొర దగ్గర పనిచేస్తున్నరు. వాడు చిన్నాచితకా పని. లక్ష్మి ఇంటి పని. సంసారం నడుస్తుంది. తాటి చెట్టెక్కి కల్లు దొంగిలించినందుకు కిష్టయ్యకి తలొంచుకునే శిక్ష పడింది. గుండు చేసి గాడిద మీద ఊరేగించిన్రు. వాడు ఊరొదిలి పారిపోయాడు. సూర్య.. లక్ష్మిని లోబర్చుకున్నడు. ఆమె అలా జరగనిచ్చింది. లక్ష్మి నెల తప్పింది. సూర్య భార్య కాపురానికి వచ్చింది. లక్ష్మికి నెలలు నిండినయి. కిష్టయ్య తిరిగొచ్చిండు. పట్నం పోయీ డబ్బులు సంపాదించి మరీ వచ్చిండు. సూర్య నిజంగ చూస్తే ఓ భూస్వామ్య సమాజానికి ఒక ప్రతీక. వాడి తండ్రి చేసిందే, వాడూ చేశాడు.ఈ సినిమాల దొరతనం ఉన్నది. మామూలు మనిషి అసహాయతా ఉన్నది. భూస్వామ్యంల స్త్రీ, పురుష సంబంధాల మీద స్టడీ ఉంది. (శ్యామ్ బెనగల్ సినిమాల్ల స్త్రీల, పురుష సంబంధం మీద మంచి స్టడీ ఉంటది). భూస్వామ్య అహంకారంతోని సూర్య.. లక్ష్మి, కిష్ట య్య జీవితాలతోని ఆడుకున్నా కానీ వాడు స్వతహాగా భయస్తుడు. సినిమా చివరికి తన మీదికి వచ్చిన కిష్ట య్య ప్రతీకార వాంఛతో వచ్చాడని అనుకున్నాడు. వాడి ని చితక్కొట్టిండు. లక్ష్మి అడ్డుపడకపోతే చంపేసి ఉండు! లక్ష్మికి మొగుడంటే వల్లమాలిన ప్రేమ. భూస్వామ్య స మాజంల బడుగు బతుకేందో తెలిసిన మనిషి. అయినా, సూర్య మీద తిరగబడ్డది. మొగుడిని కాపాడుకున్నది. ఆ తర్వాత ఆ భూస్వామి ఇంటి మీద రాయి విసిరిన పిల్లవాడు ఆ తిరుగుబాటుకు మరో రూపం. నిజంగ చూస్తే ఈ సినిమా ఆ చివరి షాటే! కమర్షియల్ సినిమా మార్కెట్ మధ్య నిలబడ్డ కళాకృతి. ఆ టేకింగ్ అలాంటి కథ భారతీయ సినిమా ఇదివరకు ఎరుగదు. రెండవ సినిమా చాలామంది చూసుంటరు. దీని గూర్చి తప్పకుండా విని అయినా ఉంటరు. ఆంగ్లంల ఈ సినిమా గురించి పుంఖానుపుంఖాల మెటీరియల్ ఉంది. ఇంటర్నెట్ నిండా. ఆ మొన్న మంథన్‌తో పాటు ఈ సినిమానీ రెస్టోర్ చేసింటే బాగుండు. అంకూర్ కంటే నాకు వ్యక్తిగతంగా ఈ సినిమాయే ఇష్టమ్. మళ్లీ అదే సబ్జెక్టు. కానీ యింకా సంక్లిష్టం. అక్కడ ఒక ఆలోచన ఉంటే, ఇక్కడ మొత్తం స్క్రీన్ ప్లే ఉంటది. కాన్వాస్ విస్తరిస్తది. కుడ్య చిత్రం.అంతటి గొప్ప సినిమా. శ్యామ్ బెనగల్ తీసిన తెలంగాణ ట్రిలజీ ల రెండో సినిమా. నిషాంత్, ఈ సినిమా పేరు. (1975) విశ్వం ఈ సినిమాల హీరో, ప్రోటోగనిస్టు. మళ్లీ అదే దొర. ఆ దొరకి ముగ్గురు కొడుకులు. ఒకడు విశ్వం. వాడికి పెళ్లైంది. ఇంకో ఇద్దరికి కాలేదు. ఊళ్లో ఏ అమ్మాయి కనిపించినా వదలరు. విశ్వం నిజంగ చూస్తే అన్నల కంటే భయస్తుడు. కొంచం ఆలోచనాపరుడు. గొంగళ్ల తినుకుంట ఎంటికలు ఏరలేము కదా! అంతా ఒకే తాను. వాళ్ల బాబుదే రాజ్యం. జమిందారీ. ఆ సీన్ లోకి ఓ సింగిల్ టీచర్ స్కూలు మాస్టరు. భార్యా పిల్లాడుతో దిగాడు. విశ్వం కన్ను ఆ అమ్మాయి మీద పడింది. ఆమె పేరు సుశీల. తమ్ముడి కోసం ఆ అమ్మాయిని తీసుకొచ్చేశారు అన్నలు. ఆ అమ్మాయికి మరో మార్గం లేదు. లోబడింది. తన తక్దీర్ అనుకున్నది. మొగుడు తన భార్య కోసం ఆ గుమ్మం, ఈ దర్వాజ తిరుగాడు. కానీ వ్యవస్థవి ఇనుపగోడలు! గుడిలో కలిసిన మొగుడిని నిలదీస్తుంది సుశీల. కాల్చేయాల్సింది గడీని! కానీ అట్ల కాజాలదని ఆమెకీ తెలుసు. అంతెందుకూ, ఊళ్లో దేవుని నగలు దొంగిలించారు దొర కొడుకులు. కానీ యా కేసూ లేదు. ఊరంతా తెలుసు. ముసలి గుడి పూజారికి అందరికంటే ముందు తెలుసు. అయితే ఇనపగోడలకి సహితం తుప్పు పడ్తది. సుశీల మొగుడు, గుడి పూజారే మొదట తిరుగుబాటు మంత్రం చదువుతరు. అవి తెలంగాణ రగులుతున్న రోజులు. ఊరూవాడ తిరగబడింది. అంతవరకు అణగారిన ప్రజలు భగ్గుమన్నారు. తిరగబడ్డ జనం ఒక విధంగా గుడ్డిది, చవిటిది. దొర వారి గడి వల్లకాడైంది. దొర ఇంట్ల విశ్వం భార్య అభం శుభం తెలియనిది. ఆహుతి అవుతుంది ఆ అగ్నికి. విశ్వం ఊరు వదిలి పారిపోవాల్సి వచ్చింది. విచిత్రంగా సుశీల విశ్వంతో మిగిలింది. ఆమె విశ్వంను ఇప్పుడు ప్రేమిస్తున్నది.

# సుపరిపాలనకు కేరాఫ్ బీఆర్ఎస్

ఫిబ్రవరి 14.(పల్లె వెలుగు)

తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికులు రక్తం చిందించిన సింగరేణిని రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక 'కమీషన్ల అడ్డా'గా మార్చేసింది. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాదు, ఒక 'డైవర్షన్ అండ్ డెమోలిషన్ ఏజెన్సీ'కి సీఈవోగా పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. తెలంగాణలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజాపాలన కాదు.. 'పర్సంటేజీల పాలన'. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికులు రక్తం చిందించిన సింగరేణిని రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక 'కమీషన్ల అడ్డా'గా మార్చేసింది. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని చూస్తుంటే.. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాదు, ఒక 'డైవర్షన్ అండ్ డెమోలిషన్ ఏజెన్సీ'కి సీఈవోగా పనిచేస్తున్నారనే అనుమానం కలుగుతున్నది. సింగరేణి చరిత్రలో, చివరకు కోల్ ఇండియాలో కూడా లేని 'సైట్ విజిట్ సర్టిఫికెట్" అనే సరికొత్త దందాను రేవంత్ సర్కార్ 2024లో తెరపైకి తెచ్చింది. ఎందుకు? ఆన్‌లైన్ టెండర్లు వేసే ధైర్యం ఎవరికీ లేకుండా చేయడానికి! టెండర్ వేసే కాంట్రాక్టర్ సైట్ విజిట్ చేయాలని నిబంధన పెట్టి.. అక్కడికి వచ్చిన వారిని తన 'బంధువుల ముఠా'తో బెదిరించి, భయపెట్టి పంపించేస్తున్నారు. ఆఖరికి ఆ సర్టిఫికెట్ ఇచ్చేది ఎవరికి? ముఖ్యమంత్రి బావమరిదికి, ఆయన సన్నిహితులకు మాత్రమే! ఇది పారదర్శకత కాదు.. పచ్చి దౌర్జన్యం. బీఆర్ఎస్ హయాంలో పోటీతత్వంతో మైనస్ 7 నుంచి 20 శాతం వరకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి.. ఇప్పుడు తన అనుయాయులకు ప్లస్ 7 నుంచి 20 శాతం వరకు కట్టబెడుతున్నారు. అంటే..సంస్థకు రావాల్సిన వేల కోట్ల లాభం.. ఇప్పుడు రేవంత్ అండ్ కో జేబుల్లోకి వెళ్తున్నది. నైనీ బ్లాక్ విషయంలో వాటాల పంచాయితీలో తేడాలొచ్చి ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మరో మంత్రి వీధికెక్కి కొట్టుకోవడం ఈ దౌర్భాగ్య పాలనకు పరాకాష్ఠ. డీజిల్ దందా కమీషన్ల కోసం సంస్థకు కన్నం! గతంలో ఐవోసీఎల్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి నేరుగా డీజిల్ సరఫరా అయ్యేది. కానీ, ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించారు. దీని వెనుక ఉన్నది మరెవరో కాదు.. ముఖ్యమంత్రి సన్నిహితులు. కేవలం తమ కమీషన్ల కోసం సంస్థకు 100 శాతం నష్టం వచ్చే నిర్ణయం తీసుకోవడం అంటే.. సింగరేణిని నిలువునా ముంచడమే! మేడారం జాతర పనుల టెండర్లు, ఎక్సైజ్‌శాఖ హోలోగ్రామ్ కాంట్రాక్టులు, సినిమా టికెట్ రేట్ల జీవోలు.. ఇలా ప్రతి దాంట్లోనూ ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య 'మూటల పంచాయితీ' నడుస్తున్నది. తన సంతకం లేకుండానే జీవోలు వస్తున్నాయని ఒక మంత్రి.. తన శాఖ నుంచి ప్రాజెక్టులను వేరే శాఖకు మార్చుకున్నారని ఇంకో మంత్రి చెప్తున్నారంటే ఇక్కడ పాలన కన్నా వాటాల పంపకాలే ముఖ్యం అన్నమాట! పోలీసుల తీరు చూస్తుంటే జాలేస్తున్నది. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను, అడ్డొస్తున్న ఐఏఎస్ అధికారులను బలిపశువులను చేస్తున్నారు. డీజీపీ.. మీ రూల్ బుక్ ఇప్పుడు ఎక్కడ ఉన్నది? సీఎం సన్నిహితుడు రోహిన్‌రెడ్డి ఒక పారిశ్రామికవేత్తను గన్‌తో బెదిరించి పైసలు వసూలు చేశారని స్వయంగా ఒక మంత్రి కూతురు చెప్తే మీ నిఘా వ్యవస్థ ఎందుకు నిద్రపోతున్నది? జర్నలిస్టుల మీద చూపించే ప్రతాపం.. ఈ 'దండుపాళ్యం ముఠా' మీద ఎందుకు చూపించడం లేదు? రేవంత్‌రెడ్డి.. మీరు విపక్షాలపై కుట్రలు చేసే సమయాన్ని పాలనపై పెడితే బాగుంటుంది. హరీశ్‌రావును నోటీసులతో భయపెట్టాలనుకోవడం.. ఆకాశంపై ఉమ్మి వేయడమే. ఫోన్ ట్యాపింగ్ కేసులో 'పస లేదు' అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు తేల్చిచెప్పిన తర్వాత కూడా మళ్లీ అదే పాత రాగాన్ని అందుకోవడం చూస్తుంటే, ఈ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయస్థానం పట్ల ఎంతటి 'గౌరవం' ఉన్నదో తెలుస్తున్నది. సృజన్ రెడ్డి బొగ్గు గనుల కుంభకోణం బయటపడగానే ప్రభుత్వం గజగజ వణికిపోతున్నది. ఆ సెగ నుంచి



తప్పించుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికి హరీశ్‌రావుకు నోటీసులు ఇవ్వడం అనేది ఒక 'చీప్ పొలిటికల్ స్టంట్". తమ స్కామ్‌లు బయటపడ్డ ప్రతిసారీ విపక్ష నేతలకు ఒక నోటీసు పంపడం ఈ ప్రభుత్వానికి రివాజుగా మారింది. హరీశ్‌రావుపై దాడి చేయడం అంటే, తెలంగాణ ప్రజల ఆశలపై దాడి చేయడమే. అసెంబ్లీలో ప్రభుత్వ పెద్దలు అబద్ధాలు ఆడుతుంటే, హరీశ్‌రావు వాస్తవాలతో ముఖం పగల కొడుతున్నారనే అక్కసుతోనే కాంగ్రెస్ పాలకులు ఈ నోటీసుల నాటకం ఆడుతున్నారు. కాంగ్రెస్ పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతకాక, అభివృద్ధిని గాలికి వదిలేసి, కేవలం విపక్ష నేతలపై విచారణలు, నోటీసులతోనే 25 నెలలుగా కాలక్షేపం చేస్తున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రేవంత్.. హరీశ్‌రావును ఇబ్బంది పెడుతున్నాననిని భ్రమపడుతూ మానసిక ఆనందం పొందుతున్నారు. కానీ మీ నోటీసులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరు. మీరు ఎన్ని కుట్రలు చేసినా, హరీశ్‌రావు ప్రజల గొంతుకగా గర్జిస్తూనే ఉంటారు. రాజకీయంగా బీఆర్ఎస్‌ను, హరీశ్‌రావును ఎదుర్కోలేకనే 'సిట్'ను అడ్డు పెట్టుకుని దొడ్డిదారిలో యుద్ధం చేస్తున్నారు. చేతగానివాళ్లే అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోరాడతారు. ధైర్యం ఉన్నవాళ్లు నైతిక బలంతో ప్రజల్లోకి వస్తారు. నోటీసులతో నోరు నొక్కాలనుకోవడం మీ మీ అక్రమ కేసుల జైలు గోడలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆపలేవు. మీ దోపిడీ పతనమే అంతం.

# మోదీ వర్సెస్ దీదీ.. బెంగాల్ దంగల్ దేశ రక్షణ

ఫిబ్రవరి 14.(పల్లె వెలుగు)

ఇతర ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యాలి కదా! క్వాంటమ్ వ్యాలీ కంటే పోలవరం ముఖ్యం. 1941లో తమిళ నాయకులు సూచించిన ఆ ప్రాజెక్టు ఆవశ్యకత తెలిసి కూడా ఆంధ్ర రాజకీయ నాయకులు నిర్లక్ష్యం చేశారు. అంత వ్యవసాయ భూమిని పాడు చేశాక, ఇతర ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యాలి కదా! క్వాంటమ్ వ్యాలీ కంటే పోలవరం ముఖ్యం. 1941లో తమిళ నాయకులు సూచించిన ఆ ప్రాజెక్టు ఆవశ్యకత తెలిసి కూడా ఆంధ్ర రాజకీయ నాయకులు నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి అయిన టి.అంజయ్య 1980లో ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాడు. అప్పుడు దాని వ్యయం రూ.129 కోట్లు మాత్రమే. మరి 1956 నుంచి 2014 దాకా ఉమ్మడి రాష్ట్రానికి 51 1/2 సంవత్సరాల పాటు ఆంధ్రా నాయకులే ముఖ్యమంత్రులుగా పని చేసినా, ఆ ప్రాజెక్టుపై ఎవరూ శ్రద్ధ పెట్టలేదు. తెలంగాణకు చెందాల్సిన నదీ జలాలు ఆంధ్రాకు అక్రమంగా పారించడమే కానీ, ఎవరూ ఆంధ్ర ప్రజల అవసరాలను పట్టించుకోలేదు. అసలు 1953 నుండి ఆంధ్ర రాజకీయ నాయకులు ఏనాడూ వారి ప్రాంతం గురించి పట్టించుకోలేదు పాపం! 1920 నుండీ ఉద్యమం చేసి దాదాపు 33 ఏండ్ల తరువాత రాష్ట్రం ఏర్పడినా, వారి స్వంత ప్రాంత అవసరాలు ఏమిటని వారెవరూ ఆలోచించలేదు. అదే ఆ ప్రజల దురదృష్టం. స్వోత్కర్ష (స్వంత డబ్బా) ఎక్కువగా చేసే చంద్రబాబు హైదరాబాదుని ఉద్ధరించేశాడని.. ఆయన చెప్పిన అబద్ధాలు నమ్మి 2014లో ఆయనకు పట్టం కట్టారు ఆంధ్ర ప్రజలు. అసలు ఒక్క నగరాన్ని ఈ 57 ఏండ్లలో ఆంధ్రాలో అభివృద్ధి చేసినా, వారికి ఒక రాజధాని ఏర్పడేది కదా! లేక 10 ఏండ్ల ఉమ్మడి రాజధానిగా హైదరాబాదులోనే మర్యాదగా ఉండి, మంచి ప్రాంతంలో ప్రభుత్వ భవనాలు నిర్మించుకుని ఉంటే ఎంత హుందాగా ఉండేది! 2004లో వైఎస్ఆర్ మళ్లీ జల యజ్ఞం అని మొదలు పెట్టినా అది ధన యజ్ఞం కింద ముగిసింది. మరి 2014లో రాష్ట్రమూ, కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లో ఉన్నా ఈ ప్రపంచ విజనరీ(చంద్రబాబు నాయుడు) ఎందుకు ఐదేండ్లలో పోలవరం పూర్తి చేయలేదు? తెలంగాణలో ఏ ప్రాజెక్టుకు సహాయం చేయని కేంద్రం, పోలవరానికి జాతీయ హోదా ఇచ్చి



సుమారు రూ.19 వేల కోట్ల సహాయం చేసి, ఆ ప్రాజెక్టును తాము పూర్తి చేస్తామని మాట ఇచ్చినా, చంద్రబాబు దాని గురించి ఎందుకు నిర్లక్ష్యం వహించాడు? తెలంగాణకు చెందిన ఏడు మండలాలు లాక్కున్నాక కూడా, దాన్ని పూర్తి చేసి ఆంధ్ర రైతులకు సాగునీరివ్వాలని ఈ విజనరీకి ఎందుకు అర్థం కావడం లేదు ? ఈ రకంగా అటు అమరావతి పేరుతో పంట భూములు వేల ఎకరాల్లో నాశనం చేసి, ఇటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఇంకా ఈ విజనరీ ముఖ్యమంత్రి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ఎట్లా అభివృద్ధి చెందుతుంది? దీని గురించి ఆ రాష్ట్ర ప్రజానీకం ఆలోచించుకోవాలి. తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడు ఈయన ఏమంటున్నారో చూడండి 'వరి పండించకండి, తినకండి, చక్కెర వ్యాధి వస్తుంది' అని. వరి తింటే డయాబెటిస్ రాదు, వచ్చాక తినకూడదు అని శాస్త్రజ్ఞులు చెప్తారు. ఈ విజనరీ అపరిచితుడి లాగా పోలవరం కాఫర్ డ్యామ్ కూలిపోయినా పట్టించుకోకుండా, బనకచర్ల-నల్లమల సాగర్ గురించి మాట్లాడుతున్నారు. అవి అలవి కాని ప్రాజెక్టులు. వాటికి ఏ అనుమతులూ లభించవు. ఇదీ ఆంధ్రా వ్యవసాయ రంగం వ్యథ! రాజధాని అంశం: 2009 తెలంగాణ రాష్ట్ర ప్రకటన తర్వాత ఆంధ్రాకు రాజధాని ఏదీ అంటూ చాలా చర్చలు జరిగాయి. ఉమ్మడి రాజధాని అంశం, హైదరాబాద్ నగరాన్ని కేం ద్ర పాలిత ప్రాంతం చేసి, తెలంగాణ నుండి వే రు చేయడం మొదలైన మోసపూరిత ప్రతిపాదనలు చాలానే చేశారు ఆంధ్రా రాజకీయ నాయకులు. జేసీ దివాకర్ రెడ్డి తన అతి తెలివితో 'రాయల తెలంగాణ' ప్రతిపాదన తీసుకొచ్చాడు. అంటే తెలంగాణతో రాయలసీమ 4 జిల్లాలు కలిపి, ఆంధ్రాను విడి చేయమని! ఎం దుకంటే 1937లోనే ఆంధ్ర, రాయలసీమ మ ద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పెట్టిన 'శ్రీబాగ్ ఒడంబడిక'ను ఆంధ్రా నాయకులు కొంచెం కూడా పట్టించుకోలేదు, అమలు చేయలేదు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలు వర్షా భావంతో కరవు జిల్లాలుగా కూడా అల్లాడాయి. కానీ తమ ఆంధ్రా ప్రాంతాన్నే పట్టించుకోని రాజకీయ నాయకులు సీమ కష్టాల్ని కూడా పట్టించుకోలేదు. కానీ రాయల తెలంగాణ అంటే మా లాంటి వాళ్ల గుండెల్లో రాయి పడింది. ఎందుకంటే 27 1/2 ఏండ్లు ముఖ్యమంత్రులుగా ఉన్న సీమ నాయకులు నీలం సంజీవ రెడ్డి నుండి కిరణ్ కుమార్ దాకా తెలంగాణ సంపదను దోచుకున్నారే కాని ఒక్కనాడు ఈ ప్రాంతానికి ఏ న్యాయం చేయలేదు. మరి వారు తెలంగాణతో కలవడమంటే, 'దుంగ వదలి, మొద్దు ఎత్తుకున్నట్టే!' తెలంగాణ అమాయకపు ఆడ పిల్ల ఆంధ్ర మొగుడికి విడాకులిచ్చి, సీమ ఆడబడుచు సంసారం సాకినట్టే' ఉంటుందని భయపడిపోయాం! ఇక మద్రాసుని అడిగినట్టే హైదరాబాద్ నగరాన్ని కూడా తమ హక్కు లాగా శాశ్వత ఉమ్మడి రాజధాని కావాలని బెదిరింపులు మొదలుపెట్టారు ఆంధ్ర రాజకీయ నాయకులు. అసలు పదేండ్లు కూడా అన్యాయం అనిపించింది మాకు. అయిదేండ్లలో కాస్త ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉన్న చోట గట్టి నేలలో రాయలసీమ, ఆంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు అనువుగా ప్రభుత్వ భవనాలు నిర్మించి ఉంటే ఈ 12 సంవత్సరాల్లో అది పెరిగి చాలా అనుకూలంగా ఉండేది. నిష్పాక్షికంగా చూస్తే ముఠా నాయకుడి లాగానే ప్రవర్తించినా, పెద్ద మేధావి కాకపోయినా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆచరణాత్మక పథకాలు పెట్టి వాటిని పూర్తి చేశాడు. రాజధాని ఉండేది.దీని గురించి ఆ రాష్ట్ర ప్రజానీకం ఆలోచించుకోవాలి. తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడు ఈయన ఏమంటున్నారో చూడండి 'వరి పండించకండి, తినకండి, చక్కెర వ్యాధి వస్తుంది' అని. వరి తింటే డయాబెటిస్ రాదు, వచ్చాక తినకూడదు అని శాస్త్రజ్ఞులు చెప్తారు. ఈ విజనరీ అపరిచితుడి లాగా పోలవరం కాఫర్ డ్యామ్ కూలిపోయినా పట్టించుకోకుండా, బనకచర్ల-నల్లమల సాగర్ గురించి మాట్లాడుతున్నారు. అవి అలవి కాని ప్రాజెక్టులు. వాటికి ఏ అనుమతులూ లభించవు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com